ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739

# తెలుగోడు

EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

సంపుటి-1 | సంచిక - 115 | శనివారం 24 జనవరి 2026 | పేజీలు - 10 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

Ph:8368102842
నాశా క్లినిక్
డా.భానుప్రకాష్ MBBS
సంప్రదించు వేళలు: ఉ.7.30 నుండి 8.30 వరకు
సా.4 గం.నుండి రాత్రి.8.30 వరకు
డా.నిహారిక BHMS
సంప్రదించు వేళలు:
ఉ.9 గం. నుండి సా.5 గం. వరకు
Ph:9704461510
మా మెడికల్స్
ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఓ.డి.చెరువు



## కౌలు రైతులకు రుణ భరోసా

- ప్రైవేట్ వ్యక్తుల జోలికి వెళ్లకుండా బ్యాంకర్లు చూడాలి...
- చిన్నతరహా పరిశ్రమలు, డ్వాక్రాలకు రుణాలు అందాలి...
- రుణాల రీ షెడ్యూల్ అవకాశాన్ని వినియోగించుకోవాలి...
- ప్రకృతి సేద్యం చేసే వారికి విరివిగా రుణాలు ఇవ్వండి...
- సమావేశానికి కలెక్టర్లను కూడా ఆహ్వానించాలి...
- రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో సిఎం చంద్రబాబు...

**అమరావతి (తెలుగోడు), జనవరి 23 :**

దావోస్ పర్యటన ముగించుకుని స్వదేశానికి చేరుకున్న వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిలోని సచివాలయంలో 233వ, 234వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమన్వయ కమిటీ సమావేశాలకు హాజరయ్యారు. సీఎం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో రాష్ట్ర వార్షిక రుణ ప్రణాళిక అమలు, వ్యవసాయం, అనుబంధ రంగాలు, ఎంఎసఎంఈలు, స్టార్టప్‌లు, గృహ నిర్మాణ రంగం తదితర అంశాలపై సమగ్రంగా చర్చ జరిగింది. ముఖ్యంగా కౌలు రైతుల రుణాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోని వ్యవసాయం, అనుబంధ రంగాలకు బ్యాంకులు రూ. 2.96 లక్షల కోట్ల మేర రుణాలు మంజూరు చేసినట్లు అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా కౌలు రైతులకు రాష్ట్రవ్యాప్తంగా రూ. 1,490 కోట్ల రుణాలు అందించబడినట్లు వివరించారు. రైతు ఆదాయం పెంపుదల, వ్యవసాయ రంగానికి స్థిరత కల్పించడం ముఖ్య లక్ష్యంగా ఉంచి ప్రభుత్వం పని చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. వైకాపా పాలనలో వ్యవస్థలు గాడి తప్పి ప్రభుత్వానికి క్రెడిబులిటీ పోయింది. పెద్ద ఎత్తున వడ్డీలకు అప్పులు తెచ్చారు. క్రెడిబులిటీ ఉంటే తక్కువ వడ్డీలకు రుణాల తీసుకురావొచ్చు. రాష్ట్రంలో 2 లక్షల కోట్ల మేర రుణాలను రీషెడ్యూల్ చేసుకునే అవకాశం ఉందని అంచనా వేశామని అన్నారు. ఇప్పటి వరకు

మిగతా 2లో



## ధైర్యశాలి నేతాజీ

### నేతాజీకి ప్రధాని మోడీ ఘన నివాళి

**న్యూ ఢిల్లీ (తెలుగోడు), జనవరి 23 :**

స్వాతంత్ర్య సమర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతిని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం నివాళులు అర్పించారు. భయమెరుగని నాయకత్వానికి, అచంచల దేశభక్తికి నేతాజీ ప్రతీక అని కొనియాడారు. ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ధైర్యసాహసాలు, పట్టుదలకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రతీక అని, దేశానికి ఆయన సేవలు అనితరసాధ్యమని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఆయన జయంతిని యావత్ దేశం పరాక్రమ్ దివస్‌గా జరుపుకుంటోందని అన్నారు. అచంచల దేశభక్తికి, భయమే తెలియని నాయకత్వ పటిమకు అసలైన ప్రతీకగా నిలిచే నేతాజీ రాబోయే తరాలకుస్ఫూర్తిగా నిలుస్తారని కొనియాడారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పరాక్రమ్ దివస్‌గా కేంద్ర ప్రభుత్వం (మిగతా 2లో)



## చంద్రబాబు భూసర్వే దిక్కు మాలినది

### వైయస్ జగన్ సమగ్ర సర్వేనే ఇప్పటికీ ఆధారం


- కూటమి రెండేళ్ల పాలనలో రైతులకు ఒరిగింది ఏమీ లేదు...
- మంత్రి అనగాని సత్యప్రసాద్‌పై పేర్ని నాని ఘాటు విమర్శలు..

**తాడేపల్లి (తెలుగోడు), జనవరి 23 :**

చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చేపట్టిన భూ సర్వే పూర్తిగా దిక్కుమాలిన సర్వే అంటూ మాజీ మంత్రి పేర్ని నాని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ఒక్క రైతు సమస్యను కూడా పరిష్కరించలేదని విమర్శించారు. కూటమి హయాంలో ఏ రైతుకు మేలు చేశారో చెప్పాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ కు సవాల్ విసిరారు. తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ పేర్ని నాని మాట్లాడుతూ.. వైఎస్ జగన్ హయాంలో చేపట్టిన సమగ్ర భూ సర్వేనే ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం ఫాలో అవుతోందని అన్నారు. అలాంటప్పుడు జగన్ సర్వేను తప్పుబట్టే నైతిక హక్కు మీకెలా ఉందని ప్రశ్నించారు. వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాతే గ్రామాల్లో సర్వేయర్లు వచ్చారని, అంతకు ముందు ఎప్పుడూ ఈ స్థాయిలో భూ సర్వే జరగలేదని గుర్తుచేశారు. వైఎస్ జగన్ హయాంలో ఇచ్చిన భూ పాస్ బుక్కులపై మంత్రి అనగాని పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సర్వే చేసి ఒక్క కొత్త పాస్‌బుక్ అయినా ఇచ్చారా అని ప్రశ్నించారు. జగన్ హయాంలో ఇచ్చిన పాస్ బుక్కులనే తీసుకుని, కొత్త పాస్ బుక్కుల పేరుతో జగన్ ఫొటోను తొలగించడం తప్ప ప్రభుత్వం చేసిన పనేమిటని ఎద్దేవా చేశారు. రెవెన్యూ మంత్రికి రెవెన్యూ వ్యవస్థపై కనీస అవగాహన కూడా లేదని విమర్శించారు. 1802లోనే భారతదేశంలో తొలి భూ సర్వే జరిగిందని, 1926 నుంచి 1932 వరకు బ్రిటీష్ పాలనలో జరిగిన సర్వే విధానాన్నే ఇప్పటివరకు కొనసాగించారని వివరించారు. ఆ పాత విధానాలకు భిన్నంగా ఆధునిక సాంకేతికతతో ప్రపంచస్థాయి సమగ్ర భూ సర్వేను వైఎస్ జగన్ ప్రభుత్వం చేపట్టిందని చెప్పారు. మంత్రి అనగాని సంస్కారం మరిచి మాట్లాడుతున్నారని, ఆటవిక సమాజం (మిగతా 2లో)

## భక్తుల భద్రతకు ప్రాధాన్యత

- తిరుమలలో రథసప్తమికి భారీగా ఏర్పాట్లు...
- ఏఐ టెక్నాలజీతో పర్యవేక్షణ..
- రోజంతా 14 రకాల ప్రసాదాల వితరణ..
- భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు విశ్లేషించి, అవసరమైన చోట తక్షణ చర్యలు... టీటీడీ..



**తిరుమల (తెలుగోడు), జనవరి 23 :**

తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని టిటిడి భారీగా ఏర్పాట్లు చేస్తోంది. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ ఏడాది ప్రత్యేక చర్యలు చేపట్టామని వెల్లడించారు. ప్రత్యేకంగా ఈ ఏడాది తొలిసారిగా ఏఐ టెక్నాలజీని వినియోగించి క్రౌడ్ మేనేజ్మెంట్ వ్యవస్థ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు విశ్లేషించి, అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకునేలా ఈ వ్యవస్థ ఉపయోగపడు తుందని పేర్కొన్నారు. గతేడాది రథసప్తమి సందర్భంగా భక్తులు ఇచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకుని, ఆలయ మాడ వీధుల్లోని గ్యాలరీల్లో షెడ్లు ఏర్పాటు చేశామని వెంకయ్య చౌదరి తెలిపారు. దీని ద్వారా వాహన సేవలను తిలకించేందుకు వచ్చే భక్తులు ఎండ, వర్షాల నుంచి రక్షణ పొందుతారని పేర్కొన్నారు. రథసప్తమి రోజున వాహన సేవలను దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఉదయం నుంచి రాత్రి వరకు నిరంతరాయంగా (మిగతా 2లో)

## జనగణనకు కేంద్రం రంగం సిద్ధం

- 33 ప్రశ్నలతో వివరాల సేకరణ
- గెజిట్ విడుదల చేసిన సర్కార్



**న్యూ ఢిల్లీ (తెలుగోడు), జనవరి 23 :**

దేశ వ్యాప్తంగా జనగణనకు రంగం సిద్ధమైంది. రెండు దశల్లో జనగణన చేపట్టాలని ఇప్పటికే కేంద్రం ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. జనగణనలోనే కులగణన కూడా కేంద్రం చేపట్టనుంది. 2026 ఏప్రిల్ 1 నుంచి తొలిదశ జనగణన ప్రారంభం కానుంది. తొలిదశలో గృహ గణన కోసం కేంద్ర హోం శాఖ ప్రశ్నావళిని రూపొందించింది. 33 ప్రశ్నలతో (మిగతా 2లో)

## మంత్రి నారా లోకేష్ జన్మ దినోత్సవం

### శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు తదితరులు



**అమరావతి (తెలుగోడు), జనవరి 23 :**

ఏపీ మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఆయన బర్త్‌డే విషెస్ తెలిపారు. మంత్రులు అచ్చెన్నాయుడు, అనిత, సంధ్యారాణి, వాసంశెట్టి సుభాష్, నిమ్మల రామానాయుడు, కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవి కుమార్, అనగాని సత్యప్రసాద్, డీఎస్‌బీవీ స్వామి, నారాయణ, పయ్యావుల కేశవ్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి,సవిత, బీసీ జనార్ధన్ రెడ్డి తదితరులు లోకేశ్‌కు శుభాకాంక్షలు చెప్పారు. విద్యా రంగంలో ఆయన విప్లవాత్మకమార్పులు తీసుకొచ్చారని కితాబిచ్చారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తెచ్చేందుకు, ఐటీ సంస్థల స్థాపనకు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## రాయలసీమ డిక్లరేషన్‌పై బిజెపి మౌనం

- సీమ ఎత్తిపోతలతోనే సమస్యకు పరిష్కారం..
- శాశ్వత నీటి సౌకర్యం కల్పించాలన్న డిమాండ్..
- రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలుపుదలపై కేంద్ర ప్రభుత్వం ఎందుకు నోరు మెదపడం లేదో..
- ఉభయ రాష్ట్రాల సిఎంలు వారి రాజకీయ లబ్దికోసం రాయలసీమ ప్రాంతానికి తీరని ద్రోహం...



**తిరుపతి (తెలుగోడు), జనవరి 23 :**

రాయలసీమకు నీటి హక్కు కల్పించాలనే సంకల్పంతో సాగిన పోతిరెడ్డిపాడు పాదయాత్రకు 40 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా రాయలసీమకు శాశ్వత నీటి సౌకర్యం కల్పించాలని రాయలసీమ ఎత్తిపోతల పథక సాధన సమితి డిమాండ్ చేసింది. ఇందుకోసం రాయలసీమ ఎత్తిపోతల సాధన సమితిని ఏర్పాటు చేసి, రాయలసీమ అవసరాల కోసం హక్కుగా అందాల్సిన నీటిని సాధించే దిశగా ఉద్యమించాలని నిర్ణయించింది. రాయలసీమ నీటి సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, భవిష్యత్తు విధానాలపై సార్థకమైన చర్చకు వేదిక కల్పించాలని తదితర అంశాలను ఇటీవలి సమావేశంలో ఆమోదించారు. 40 ఏళ్ల అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని తిరుపతిలో చర్చాగోష్టి నిర్వహించారు. ఈ గోష్టిలో పలు రాజకీయపార్టీలకు చెందిన నాయకులు, సామాజిక మేధావులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలుపుదలపై కేంద్ర ప్రభుత్వం ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. రాయలసీమ డిక్లరేషన్‌పై బిజెపి మౌనం వహించడం వల్ల రాయలసీమ ప్రజానికానికి తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. 2023లో తాగునీటి అవసరాల కోసం జగన్ హయాంలో రూ.3285 కోట్లు అంచనా వ్యయంతో పనులు ప్రారంభిస్తే ఇందులో రూ.1000 కోట్లు ఖర్చు చేశారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిపివేసిందన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై సిఎం చంద్రబాబు నాయుడు ప్రజలకు సమాధానం చెప్పాలని, (మిగతా 2లో)

## కల్తీ నెయ్యి కేసులో సిట్ ఛార్జ్‌షీట్ దాఖలు

- మొత్తం 36మంది నిందితుల పేర్లు నమోదు..
- నిందితుల్లో 12మంది టిటిడి ఉద్యోగులు..



**అమరావతి (తెలుగోడు), జనవరి 23 :**

తిరుమల శ్రీవారి ప్రసాదమైన లడ్డూ తయారీలో ఉపయోగించిన కల్తీ నెయ్యి కేసులో సీబీఐ ఆధ్వర్యంలోని స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్తుది ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేసింది. ఈ కేసులో 2019 నుంచి 2024 వరకు జరిగిన అవినీతి, కల్తీపై దర్యాప్తు చేపట్టిన సిట్.. మొత్తం 36 మందిని నిందితులుగా చేర్చింది. వీరిలో 12 మంది తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) ఉద్యోగులూ ఉన్నారు. టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ.సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్న కూడా ఉన్నారు. (మిగతా 2లో)

# కౌలు రైతులకు రుణ భరోసా




(మొదటి పేజి (తరువాయి))

ఇప్పటి వరకు రూ.49వేలకోట్లు రీషెడ్యూల్ చేశాం. ప్రకృతి సేద్యం మరింత విస్తరించేందుకు బ్యాంకర్ల నుంచి ప్రోత్సాహం అందాలి. ఇకపై బ్యాంకర్ల సమావేశానికి జిల్లా కలెక్టర్లను కూడా ఆహ్వానించాలని చంద్రబాబు సూచించారు. ఈ సమావేశంలో అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. వివిధ రంగాలకు ఇచ్చే రుణాలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రైవేట్ వ్యక్తుల వద్ద రుణాలు తీసుకునే పరిస్థితి ఉండకూడదన్నారు. వ్యవసాయం సహా ఏ అవసరం వచ్చినా బ్యాంకుల వద్దకు వెళ్లి రుణాలు తీసుకునే పరిస్థితి రావాలని.. బ్యాంకర్లు ఆ దిశగా పని చేయాలని మార్గనిర్దేశం చేశారు. రెన్యూవబుల్ ఎనర్జీ రంగానికి బ్యాంకర్లు విరివిగా రుణాలు ఇవ్వాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెన్యూవబుల్ ఎనర్జీకి ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నాయని వెల్లడించారు. డిస్కంలు కూడా కౌంటర్ గ్యారంటీ ఇస్తున్నాయని.. రెన్యూవబుల్ ఎనర్జీ రంగానికి బ్యాంకర్లు ఇచ్చే రుణాలపై మరింత చొరవ చూపాలని దిశానిర్దేశర చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రుణాలు పెద్దఎత్తున ఇవ్వాలని..అప్పుడే అన్నిరంగాల్లో వారు ఎదుగుతారని చెప్పుకొచ్చారు. వారికోసం ప్రభుత్వం చేయాల్సింది చేస్తోందని.. బ్యాంకర్ల వైపు నుంచీ సహకారం ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలని.. పేద, ధనికుల మధ్య తారతమ్యాలు పోవాలని సూచించారు. రాజధాని అమరావతిని ఫైనాన్స్ సంస్థలకు కేంద్రంగా చేయాలని భావిస్తున్నామని వ్యాఖ్యానించారు. బ్యాంకులతో సహా వివిధ ఆర్థిక రంగ సంస్థలు కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నాయని సీఎం వివరించారు. ఇటీవలే 15 బ్యాంకుల కార్యాలయాల ఏర్పాటుకు శంకుస్థాపన చేశామని.. సంబంధిత నిర్మాణాలు మరింత ఊపందుకుని త్వరితగతిన పూర్తి కావాలని సూచించారు సీఎం. డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసిన విధంగానే.. ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను బలోపేతం చేయాలని మార్గనిర్దేశర చేశారు. టిడ్కో ఇళ్ల విషయంలో జగన్ ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయకపోవడం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పుకొచ్చారు. ఇప్పుడు ఆ టిడ్కో ఇళ్లకు రుణాలు ఇచ్చేందుకు కూడా బ్యాంకర్లు అంగీకరించడం లేదని తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి తమ వైపు నుంచి ప్రయత్నిస్తున్నామని.. బ్యాంకర్లు కూడా సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. డ్వాక్రా గ్రూపు బ్యాంక్ ఖాతాలపై 15 రకాల ఛార్జీలు వేస్తున్నారని, బ్యాంకర్లు ఈ ఛార్జీలను తగ్గించాలన్నారు. భూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నామని.. వైసీపీ ప్రభుత్వం 22ఏ పేరుతో భూ వివాదాలు సృష్టించిందని ప్రస్తావించారు. ఇప్పుడీ భూ రికార్డులకు పూర్తి స్థాయిలో భద్రత కల్పిస్తున్నామని తెలిపారు. క్యూఆర్ కోడ్‌తో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇస్తున్నామని తెలిపారు. బ్యాంకర్లు కూడా బ్యాంక్ ఖాతాల కోసం క్యూఆర్ కోడ్ విధానాన్ని ప్రవేశపెడితే బాగుంటుందేమో ఆలోచించాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఇదిలావుంటే దావోస్ పర్యటన ముగించుకుని శు క్రవారం అమరావతికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. వచ్చీరాగానే నేరుగా సచివాలయానికి చేరుకుని రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశానికి హాజరయ్యారు. వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా ఇప్పటి వరకు వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.2.96 లక్షల కోట్ల మేర రుణాలను బ్యాంకర్లు అందజేశారు. అలాగే కౌలు రైతులకు రూ.1,490 కోట్ల మేర వ్యవసాయ రుణాలిచ్చారు. ఎంఎస్‌ఎంఈలకు రూ. 95,714 కోట్ల మేర రుణాలను బ్యాంకర్లు జారీచేశారు. ఈ సమావేశంలో అమరావతిని ఫై÷నాన్షియల్ హబ్‌గా తీర్చిదిద్దే అంశంపై సీఎం చంద్రబాబు చర్చించారు. రాజధానిలో సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ ఏర్పాటుపై బ్యాంకర్లతో చంద్రబాబు సమాలోచనలు జరిపారు.అంతేకాకుండా.. ఏపీ టిడ్కో రుణాలు, డ్వాక్రా సంఘాల లింకేజీ, కేంద్ర పథకాలు, స్టార్టప్‌లకు బ్యాంకుల సహకారం వంటి కీలక అంశాలపై సీఎం సమీక్షించారు. ఈ సమావేశానికి మంత్రులు పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, చీఫ్ సెక్రెటరీ విజయానంద్, యూనియన్ బ్యాంక్ ఎండీ, ఆర్‌బీఐ ప్రాంతీయ డైరెక్టర్, నాబార్డు జీఎం తదితరులు హాజరయ్యారు. అలాగే వివిధ బ్యాంకుల ప్రతినిధులు, జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ డైరెక్టర్లు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# మేడారంలో జనజాతర

## భారీగా తరలి వస్తోన్న జనం
## ప్రత్యేక రైళ్లను నడపనున్న దక్షిణమధ్య రైల్వే



వరంగల్ (తెలుగోడు), జనవరి 23 :

సమ్మకక్క సారలమ్మ జాతరకు మేడారం జనసంద్రంగా మారుతోంది. జాతర ప్రారంభానికి ముందు జనం తండోపతండాలుగా వస్తున్నారు. వాహనాల రద్దీ పెరిగింది. ఇప్పటికే ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతోంది. ఇప్పుడు దక్షిణమధ్య రైల్వే కూడా వివిధ ప్రాంతాల నుంచి వరంగల్, కాజీపేటల వరకు ప్రత్యేక రైళ్లను నడుపనున్నట్లు వెల్లడించింది. ఈ నెల 28 నుంచి 31 వరకు ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో జరిగే సమ్మక్క-సారలమ్మ జాతరకు దక్షిణమధ్య రైల్వే మేడారం జాతర ప్రత్యేక రైళ్లను ఈ నెల 28 నుంచి నడుపనుంది. రాష్ట్రంలోని సికింద్రాబాద్, మంచిర్యాల్, సిరిపూర్‌కాగజ్‌నగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం ప్రాంతాల నుంచి మేడారం జాతర ప్రత్యేక రైళ్లు వరంగల్, కాజీపేటల వరకు నడుస్తాయని దక్షిణమధ్య రైల్వే ముఖ్య పౌరసంబంధాల అధికారి ఎ.శ్రీధర్ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి 1 వరకు నడిచే మేడారం జాతర ప్రత్యేక రైళ్లు పూర్తిగా అన్ రిజర్వ్‌డ్ జనసాధారణ రైళ్లని జాతర వెళ్లే భక్తులు ఈ రైళ్లను వినియోగించుకోవాలని కోరారు. ఇవి ఆయా మార్గాల్లోని అన్ని స్టేషన్లలో ఆగుతాయని తెలిపారు. ఈనెల 28, 30, ఫిబ్రవరి 1 తేదీల్లో సికింద్రాబాద్ -మంచిర్యాల్- సికింద్రాబాద్ ప్రత్యేక రైళ్లు కాజీపేట మీదుగా కాజీపేట మీదుగా నడుస్తాయి. సికింద్రాబాద్- మంచిర్యాల్ రైలు(07495) ఉదయం 5.45 గంటలకు సికిందరాబాద్‌లో బయలుదేరి ఉదయం 8.45 గంటలకు కాజీపేటకు, మధ్యాహ్నం 1.30 గంటలకు మంచిర్యాల్ చేరుకుంటుంది. తిరిగి అదేరోజు మధ్యాహ్నం 3.30 గంటలకు మంచిర్యాల్-సికిందరాబాద్ రైలు (07496) మంచి ర్యాల్‌లో బయలుదేరి రాత్రి 8 గంటలకు కాజీపేటకు, రాత్రి 10.10 గంటలకు సికిందరాబాద్ చేరుకుంటుంది. నెల 29, 31 తేదీల్లో సికింద్రారాబాద్-సిరిపూర్ కాగజ్ నగర్-సికింద్రాబాద్ మేడారం (07497/07498) ప్రత్యేక రైళ్లు నడుస్తాయి, ఈ తేదీలలో మేడారం జాతర ప్రత్యేక రైళ్లు సికింద్రాబాద్ నుంచి ఉదయం ఉదయం 5.45 గంటలకు బయలుదేరి ఉదయం 8.45 గంటలకు కాజీపేటకు, మధ్యాహ్నం 2 గంటలకు సిరిపూర్ కాగజ్‌నగర్ చేరుకుంటాయి. అదే రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు సిరిపూర్ కాగజ్‌నగర్‌లో బయలుదేరి రాత్రి 7.45 గంటలకు కాజీపేటకు, రాత్రి 10.10 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటాయి. నిజామాబాద్-వరంగల్- నిజామాబాద్ మేడారం జాతర ప్రత్యేక రైళ్లు (07498/07499) ఈ నెల 28 నుంచి 31 వరకు రాకపోకలు సాగిస్తాయి. ఈ రైళ్లు నిజామాబాద్‌లో ఉదయం 7.05 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 2 గంటలకు వరంగల్ చేరుకుంటాయి. తిరిగి అదే రోజు మధ్యాహ్నం 2.40 గంటలకు వరంగల్‌లో బయలుదేరి అదే రాత్రి 10.30 గంటలకు నిజామాబాద్ చేరుకుంటాయి. ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి 1 వరకు ఖమ్మం-కాజీపేట-ఖమ్మం మేడారం ప్రత్యేక రైళ్లు (07503/07504) ఉదయం 10 గంటలకు ఖమ్మంలో బయలుదేరి మధ్యాహ్నం 12.50 గంటలకు కాజీపేట చేరుకుంటాయి. తిరిగి అదే రోజు మధ్యాహ్నం 2 గంటలకు కాజీపేటలో బయలుదేరి సాయంత్రం 5.30 గంటలకు ఖమ్మం చేరుకుంటాయి. ఆదిలాబాద్-కాజీపేట (07501)మేడారం జాతర ప్రత్యేక రైలు ఈ నెల 28న రాత్రి 11.30 గంటలకు ఆదిలాబాద్‌లో బయలుదేరి మరుసటి రోజు (29 తేదీ) ఉదయం 11.45 గంటలకు కాజీపేటకు చేరుకుంటుంది. అలాగే కాజీపేట- ఆదిలాబాద్ (07502)మేడారం ప్రత్యేక రైలు ఈ నెల 29వ తేది మధ్యాహ్నం 1.15 గంటలకు కాజీపేటలో బయలుదేరి మరుసటి రోజు (30వ తేదీ) తెల్లవారు జామున 4 గంటలకు ఆదిలాబాద్ చేరుకుంటుంది.

# భక్తుల భద్రతకు ప్రాధాన్యత



(మొదటి పేజి (తరువాయి))

14 రకాల ప్రసాదాలను పంపిణీ చేయనున్నట్లు టీటీడీ వెల్లడించింది. ప్రసాదాల సరఫరాలో ఎలాంటి లోటు లేకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు అడిషనల్ ఈఓ తెలిపారు. భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని 9 లక్షల లడ్డూలను ముందుగానే నిల్వ ఉంచామని వెంకయ్య చౌదరి చెప్పారు. లడ్డూల విక్రయంలోనూ భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక కౌంటర్లు, సిబ్బందిని నియమించామన్నారు. రథసప్తమి పర్వదినాన లక్షల సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశమున్న నేపథ్యంలో, భక్తులకు త్వరితగతిన మూల విరాట్టు(వేంకటేశ్వర స్వామి) దర్శనం కల్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వెంకయ్య చౌదరి ప్రకటించారు. దర్శన క్యూలైన్లను సమర్థవంతంగా నిర్వహించేందుకు అదనపు సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని అదనపు ఈఓ వివరించారు. 400 మంది టీటీడీ సిబ్బందిని, డిప్యుటేషన్‌పై మరో 2400 మంది భద్రతా సిబ్బందితో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెంకయ్య చౌదరి తెలిపారు. పోలీస్, విజిలెన్స్, టీటీడీ సిబ్బంది సమన్వయంతో భద్రతా చర్యలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. రథసప్తమి రోజున భక్తులు టీటీడీ సూచనలు పాటించాలని సూచించారు. భక్తులు క్రమశిక్షణతో వ్యవహరించాలని అదనపు ఈవో కోరారు. భక్తుల సహకారంతో దర్శనాలు సాఫీగా జరుగుతాయని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి పేర్కొన్నారు..

# తెలుగు మాట్లాడితేనే ఉద్యోగం నిబంధన రావాలి

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు




గుంటూరు (తెలుగోడు), జనవరి 23 :

తెలుగులో మాట్లాడితేనే ప్రభుత్వ ఉద్యోగం అనే ఉత్తర్వులు తీసుకురావాలని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. అప్పుడే అందరూ మాతృభాషను గౌరవిస్తారని చెప్పారు. ప్రభుత్వం విద్య, వైద్యం ఉచితంగా అందించాలన్నారు. శుక్రవారం మంగళగిరిలో పర్యటించిన ఆయన.. మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్‌తో కలిసి ఎన్నారై ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ల్యాబ్‌ను ప్రారంభించారు. అనంతరం నూతన భవన నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. తెలుగు భాష కోసం కృషి చేసిన వారిని కొనియాడారు.రామోజీరావు ఈనాడు పత్రిక ద్వారా తెలుగు భాష కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. అందుకోసం ఆయన రెండు నిఘంటువులను రూపొందించినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో సాంకేతిక విద్యను మాతృభాషలో అందిస్తారని చెప్పారు. అంతేకాదు వైద్యులు రోగులతో ఆప్యాయంగా మాట్లాడాలన్నారు. వారికి సమయం కేటాయించి అవసరమైతేనే స్కానింగ్, ఇతర పరీక్షలు చేయాలని సూచించారు. తన తల్లి కోరిక మేరకు తాను న్యాయవాది అయినట్లు ఈ సందర్భంగా చెప్పారు. పీపీపీ విధానంలో ఎలాంటి తప్పులు లేవని,. ఇది చాలా మంచి పద్ధతి అని మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ తెలిపారు. ఇందులో ఎలాంటి లోపాలు లేవన్నారు. ప్రైవేటు వైద్య కళాశాలలు వస్తేనే ఎక్కువ మంది వైద్యులు అందుబాటులోకి వస్తారని చెప్పారు.

# సరస్వతీదేవిగా దుర్గమ్మ దర్శనం

## భారీగా తరలివచ్చిన భక్తులు
## చిన్నారులకు అక్షరాభ్యాసాలు



విజయవాడ (తెలుగోడు), జనవరి 23 :

శ్రీ పంచమి సందర్భంగా ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ ప్రత్యేక అలంకరణను తిలకించేందుకు తెల్లవారుజాము నుంచే భక్తులు భారీగా తరలివచ్చారు. ముఖ్యంగా విద్యార్థులు, చిన్నారులతో దుర్గగుడి ప్రాంగణం కిటకిటలాడుతోంది. ఉదయం 4 గంటల నుంచే అమ్మవారి దర్శనానికి భక్తులు క్యూలైన్లలో నిలుస్తున్నారు. వేలాది మంది భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీ పంచమి సందర్భంగా చిన్నారుల కోసం ప్రత్యేకంగా అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు దుర్గగుడి ఈవో శీనా నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి వందల్లో పిల్లలు హాజరయ్యారు. ఉందన్నారు. అక్షరాభ్యాసాన్ని సామూహికంగా నిర్వహించేందుకు ప్రత్యేక ప్రదేశాన్ని కేటాయించారు. అక్షరాభ్యాసంలో పాల్గొనే పిల్లలకు పలక, పెన్ను, కంకణం, కుంకుమతో పాటు లడ్డు ప్రసాదాన్ని ఆలయ అధికారులు అందజేసారు. విద్య, విజ్ఞానానికి అధిష్ఠాత్రి అయిన సరస్వతి దేవి అవతారంలో అమ్మవారిని దర్శించుకోవడం వల్ల విద్యార్థులకు శుభఫలితాలు కలుగుతాయనే విశ్వాసంతో తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పిల్లలను తీసుకువస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భద్రత, ట్రాఫిక్ ఏర్పాట్లు పకడ్బందీగా చేసినట్లు అధికారులు తెలిపారు. క్యూలైన్ల నిర్వహణ, తాగునీరు, వైద్య సదుపాయాలు వంటి అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకునేలా పోలీసులు, ఆలయ సిబ్బంది సమన్వయంతో పని చేసారు.

# ధైర్యశాలి నేతాజీ..

(మొదటి పేజి (తరువాయి))

2021లో ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ మరుసటి ఏడాది కేంద్ర ప్రభుత్వం న్యూఢిల్లీలోని ఇండియా గేట్ వద్ద నేతాజీ విగ్రహాన్ని కూడా ఆవిష్కరించింది. ఇక 2023లో అండమాన్, నికోబార్ దీప సముదాయంలోని 21 ద్వీపాలకు పరమ్ వీర్ చక్ర అవార్డు గ్రహీతల పేర్లను ఖరారు చేసింది. ఇదిలావుంటే దశవ్యాప్తంగా నేతాజీకి ప్రజలు నివాళి అర్పించారు. ఆ మహానుభావుడి ధైర్యసాహసాలను గుర్తు చేసుకున్నారు. ఇకపోతే బ్రెజిల్ అధ్యక్షుడు లుల ద సిల్వాకు స్వాగతం పలకడానికి ఎదురు చూస్తున్నానని ప్రధాని మోదీ పేర్కొన్నారు. వచ్చే నెలలో లుల భారత్‌లో పర్యటించనున్న నేపథ్యంలో మోదీ ఆయనతో మాట్లాడారు. రెండు దేశాల మధ్య ఉన్న సంబంధాలపై ముచ్చటించారు. ఇరు దేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యం సుదృఢంగా సాగుతోందని, వచ్చే ఏడాది నూతన శిఖరాలను అధిరోహిస్తుందంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. రెండు దేశాలూ ట్రంప్ టారిఫ్‌ల బారిన పడడంతో ఈ పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది.

# ఓ దిక్కుమాలిన సర్వే

(మొదటి పేజి (తరువాయి))

వైపు ప్రయాణిస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అదృష్టం బాగుండి మంత్రి అయ్యారని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. రూ.25 కోట్లు తీసుకుంటే పార్టీ మారుతానని చెప్పిన వ్యక్తిగా అనగానిని ప్రజలు గుర్తుంచుకున్నారని ఎద్దేవా చేశారు.1995లో చంద్రబాబు తొలిసారి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి రైతుల సమస్యలపై ఎప్పుడైనా ఆలోచించారా అని ప్రశ్నించారు. తక్కెళ్లపల్లిలో కూటమి ప్రభుత్వం ప్రారంభించిన సర్వేను మధ్యలో ఎందుకు నిలిపివేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.వైఎస్ జగన్ ప్రభుత్వం ఆరు వేల గ్రామాల్లో సమగ్ర భూ సర్వేను పూర్తిచేసిందని తెలిపారు. ఆ సర్వేలో వాడిన ఆధునిక పరికరాలనే ప్రస్తుతం చంద్రబాబు ప్రభుత్వం ఉపయోగిస్తోందని స్పష్టం చేశారు. సర్వే ఆఫ్ ఇండియా, రెవెన్యూ శాఖ సమన్వయంతో డ్రోన్ ప్లేన్ డేటా, ఓఆరకాపీలు, శాటిలైట్ లింక్ తో జగన్ ప్రభుత్వం చేపట్టిన భూ సర్వే ప్రపంచంలోనే అద్భుతమైన సర్వేగా నిలిచిందని పేర్ని నాని పేర్కొన్నారు.వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాకే గ్రామాల్లో భూ సర్వే వ్యవస్థకు ప్రాణం పోసినట్టు ప్రజలకు తెలుసని, ఆ నిజాన్ని చంద్రబాబు ప్రభుత్వం ఎంత దాచాలన్నా దాచలేదని మాజీ మంత్రి పేర్ని నాని స్పష్టం చేశారు

# కేంద్రం రంగం సిద్ధం

(మొదటి పేజి (తరువాయి))

మోదీ సర్కార్ గెజిట్ విడుదల చేసింది. ఇంటి వివరాలతో పాటు ఇంటర్‌నెట్, మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌ల వాడకం, వాహన వినియోగం వంటి వివరాలు కూడా సేకరించాలని ఆదేశించింది. కుటుంబంలో ఎవరెవరు ఏయే పని చేస్తున్నారో స్పష్టమైన వివరాలు సేకరించాల్సిందే కేంద్రం తేల్చి చెప్పింది. ఏ విధమైన మరుగుదొడ్డి ఉందో రికార్డుల్లో స్పష్టంగా చెప్పాలని గణన అధికారులకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. స్నానాల కోసం ఏ తరహా బాత్‌రూం ఉందో వివరాల్లో పొందుపరచాలని తెలపాలని వెల్లడించింది. వంట కోసం వాడుతున్న గ్యాస్ కనెక్షన్ వివరాలను కూడా అధికారులు సేకరించనున్నారు. ఇంటి యజమాని ఎస్సీ, ఎస్టీ, ఇతర ఏ వర్గానికి చెందిన వారో అనే వివరాలు తప్పక నమోదు చేయాల్సి ఉంటుంది.

# కల్తీనెయ్యి కేసులో సిట్ చార్జ్‌షీట్

(మొదటి పేజి (తరువాయి))

ఇంకా 11 మంది టీటీడీ ఉద్యోగులను నిందితులుగా చేర్చడానికి టీటీడీ ఉన్నతాధికారులు అనుమతి ఇచ్చారు. ఎవరెవరికి ఎంత కమీషన్లు వెళ్లాయనే సమాచారంతో పాటు లావాదేవీల వివరాలనూ సిట్ సేకరించినట్టు తెలుస్తోంది. నిబంధనలు మార్చడం వెనుక ఎవరున్నారనే అంశాలపైనా ఛార్జ్‌షీట్‌లో సిట్ పేర్కొన్నట్టు సమాచారం.దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం.. 2019 నుంచి 2024 వరకు లడ్డూ తయారీకి రూ.235 కోట్ల విలువైన 60 లక్షల కిలోల కల్తీ నెయ్యిని ఉపయోగించారని సిట్.. నిగ్గు తేల్చినట్టు ప్రచారం జరుగుతోంది. నెయ్యి సరఫరా కాంట్రాక్ట్ తమిళనాడులోని ఏఆర్ డెయిరీకి ఇచ్చినప్పటికీ, సబ్ కాంట్రాక్ట్ తీసుకున్న ఉత్తరాఖండ్‌కు చెందిన భోలేబాబా డెయిరీ కీలక పాత్ర పోషించిందని సిట్ తన దర్యాప్తులో వెల్లడించింది. భోలేబాబా డెయిరీ యజమానులు కీలక సూత్రధారులుగా వ్యవహరించినట్టు సిట్ నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం.భోలేబాబా డెయిరీలో అసలు పాలు, నెయ్యి ఉత్పత్తి లేకపోయినా.. టీటీడీ అధికారులు నెయ్యి నాణ్యత బాగుందని నివేదికలు ఇచ్చారని.. తిరుమలకు వచ్చిన ట్యాంకర్లలో నెయ్యి నాణ్యతను సరిగా పరీక్షించలేదని సిట్ తేల్చింది. ఫలితంగా శ్రీవారి ప్రసాదం లడ్డూ నాణ్యత దెబ్బతిన్నదని.. అప్పట్లో భక్తులు దీనిపై ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదని సిట్ పేర్కొంది.

## రాయలసీమ డిక్లరేషన్‌పై
# బిజెపి మౌనం

(మొదటి పేజి (తరువాయి))

దీనిపై తెలంగాణ ప్రభుత్వంతో చర్చించి రాయలసీమకు మేలు జరిగే విధంగా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు వారి రాజకీయ లబ్ధికోసం రాయలసీమ ప్రాంత ప్రజలకు తీరని ద్రోహం, అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఈ క్రమంలోనే రాయలసీమ ఎత్తిపోతల సాధన సమితి ఏర్పాటుకు తీర్మానం చేశారు. ప్రభుత్వం చర్యలు చేబట్టి రాయలసీమ ఎత్తిపోతల పథకం పూర్తి చేయకపోతే భవిశ్యత్తులో సీమ రైతన్నలతో కలసి ఆందోళన కార్యక్రమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వైకాపా, సిపిఎం తదితర పార్టీల నేతలు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేళ
# బాంబు బెదిరింపులు

## యూపీ గుజరాత్ స్కూళ్లకు బెదిరింపు కాల్స్

న్యూ ఢిల్లీ (తెలుగోడు), జనవరి 23 :

గణతంత్ర దినోత్సవానికి ముందు దేశ వ్యాప్తంగా భద్రతా దళాలు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఉత్తర్ ప్రదేశ్ నొయిడాలోని శివనాడార్ పాఠశాల సహా గుజరాత్ అహ్మదాబాద్‌లోని సెయింట్ కబీర్, సెయింట్ జేవియార్ పాఠశాలలకు బాంబు బెదిరింపు కాల్స్, మెయిల్స్ వచ్చాయి. ఈ విషయమై వెంటనే అప్రమత్తమైన అధికారులు.. ముమ్మర తనిఖీలు చేపట్టారు. పాఠశాల నిర్వాహకులు, తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో పాటు సెలవు ప్రకటించి విద్యార్థులను ఇంటికి పంపించారు. పాఠశాలల్లో బాంబ్, డాగ్ స్క్వాడ్‌లు క్షుణ్ణంగా గాలింపు చర్యలు చేపట్టాయి. అయితే ప్రాథమిక తనిఖీల అనంతరం ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదని అధికారులు తెలిపారు. ఇటీవల ఇలాంటి బెదిరింపు కాల్స్ ఎక్కువ అవుతున్నాయని, సంఘ విద్రోహులు సహా కొంతమంది ఆకతాయిలే ఇలాంటి కాల్స్ చేసి బెదిరిస్తున్నారన్నారు. సదరు బెదిరింపు కాల్, ఇ-మెయిల్ ఎక్కడ నుంచి వచ్చాయన్న విషయాన్ని తెలుసుకునే దిశగా ఐటీ అధికారులు దర్యాప్తు సాగిస్తున్నారు.


ఓటర్ల దినోత్సవం ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**రొళ్ల (తెలుగోడు), జనవరి 23 :**
16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం రెవిన్యూ అధికారులు ఘనంగా ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ షేక్షావలి మాట్లాడుతూ భారత ఎన్నిక సంఘం స్థాపించబడిన రోజును పురస్కరించుకొని 2011 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించడం అనావయితిగా వస్తోందన్నారు. భారత ఎన్నిక సంఘం ఆదేశాల మేరకు ఈ సంవత్సరం 16వ జాతీయ ఓటర్ల దినోత్సవము జనవరి 25 ఆదివారం సెలవు దినం కావడంతో జనవరి 23 తేదీన ఓటర్ల ప్రతిజ్ఞ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ షేక్షావలి, సుబ్బారావు, మండల సర్వేయర్ కిరణ్ విలేజ్ సర్వేయర్ కార్తీక్ వీఆర్వో వేణుగోపాల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ కెంచమాంబ దేవికి తమలపాకుల పూజ

**అమరాపురం (తెలుగోడు), జనవరి 23 :**
మండల పరిధిలో గౌడన్నకుంట గ్రామంలో వెలిసిన శ్రీ కెంచమాంబ దేవికి శుక్రవారం అభిషేకం, తమలపాకు పూజ, కుంకుమార్చన, విశేష పూజలు అర్చకులు చిదానంద స్వామి నిర్వహించారు. శ్రీ కేంచమాంబ దేవికి తమలపాకు, పూలతో అలంకరణ చేసి వచ్చిన భక్తాదులకు మహా మంగళ హారతి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ కెంచమాంబ దేవి కి. చుట్టుప్రక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని. మొక్కుబడులను తీర్చుకున్నారు.



## బిజెపి దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మందలపల్లి బసవరాజు

**అగళి (తెలుగోడు), జనవరి 23 :**
బిజెపి దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మందలపల్లి బసవరాజు నియమితులయ్యారు. భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఈ అవకాశం కల్పించినందుకు రాష్ట్ర అధ్యక్షులు పి. వి ఎన్ మాధవ్, రాష్ట్ర మహా సంఘటన మంత్రి ఎన్ మధుకర్జి, రాష్ట్ర వైద్య శాఖ మంత్రివర్యులు శ్రీ సత్య కుమార్ యాదవ్, దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ జోనల్ ఇంచార్జ్ దయాకర్ రెడ్డి,దళిత మోర్చా ఇన్చార్జ్ మట్టప్రసాద్, జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్,జాతీయ కౌన్సిల్ మెంబర్ విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె దేవానంద్, పూర్వపు సత్య సాయి జిల్లా ఇన్చార్జి చంద్రమౌళికి బసవరాజు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా మడకశిర నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.బసవరాజు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.





పట్టాల పంపిణీలో పాల్గొన్న వీఆర్వో సూర్య ప్రకాష్

## కసాపురంలో ఇంటి పట్టాల పంపిణీ

డాక్టర్ కృష్ణప్ప,శివన్న.

**అగళి (తెలుగోడు), జనవరి 23 :**
ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాలతో స్థానిక నాయకులు డాక్టర్ కృష్ణప్ప శివన్న ఆధ్వర్యంలో విఆర్ సూర్యప్రకాష్ లబ్ధిదారులకు శుక్రవారం పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామనపల్లి డాక్టర్ కృష్ణప్ప, వాసుదేవప్ప, శ్రీకంఠప్ప, గురుసాంగనపల్లి హనుమంతరాయప్ప, ఉమేష్ జంజన్న, కసాపురం శివన్న, గోవిందప్ప,రవి,కృష్ణప్ప, ఇంటి పట్టా లబ్ధిదారులు పాల్గొన్నారు.


ఇంటి పట్టాలు అందుకుంటున్న లబ్ధిదారులు

# యువతా మేలుకో.. డ్రగ్స్ మానుకో...

### డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం.. డ్రగ్స్ వద్దు బ్రో.. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్..

**హిందూపురం (తెలుగోడు), జనవరి 23 :**
డ్రగ్స్ వాడకం యువత భవిష్యత్తును అంధకారంగా మారుస్తుందని, మత్తుకు బానిసైతే జీవితం నాశనం అవుతుందని డ్రగ్స్ వద్దు బ్రో అంటూ జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, డీజీపీ సూచనల మేరకు హిందూపురం పట్టణంలో "డ్రగ్స్ వద్దు బ్రో" అవగాహన ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. సద్భావన సర్కిల్ నుంచి అంబేద్కర్ సర్కిల్ మీదుగా కంచి కామాక్షి కళ్యాణ మండపం వరకు విద్యార్థులు ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకొని భారీ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పాల్గొన్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, డ్రగ్స్ అక్రమ రవాణాపై చట్టపరమైన చర్యలు, శిక్షలపై అవగాహన కల్పించారు.



డ్రగ్స్‌కి వ్యతిరేకంగా హిందూపురంలో నిర్వహించిన ర్యాలీలో శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



యువత మేలుకో కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్పీ సతీష్ కుమార్

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డ్రగ్స్ యువతను తప్పుదారి పట్టించి కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయని అన్నారు. గంజాయి, డ్రగ్స్ వాడకం, విక్రయం చట్టరీత్యా నేరమని, పట్టుబడితే 10 నుంచి 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడుతుందని హెచ్చరించారు. డ్రగ్స్ వినియోగం వల్ల నేరాలు పెరుగుతున్నాయని, యువత లక్ష్యంతో చదువుకొని మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని సూచించారు. ఎవరైనా గంజాయి వాడకం లేదా విక్రయం గురించి తెలిసిన వెంటనే 1972, 112 టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించి డ్రగ్స్ రహిత సత్యసాయి జిల్లాను నిర్మించాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రేమతో దగ్గరగా ఉండాలని సూచించారు. ఆరోగ్యవంతమైన యువతే రాష్ట్ర, దేశాభివృద్ధికి పునాది అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో డీఎస్పీ కేవీ మహేష్, సీఐలు ఆంజనేయులు, కరీం, జనార్ధన్, రాజగోపాల్ నాయుడు, వైద్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, డ్వాక్రా మహిళలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పరిశీలన

**పుట్టపర్తి (తెలుగోడు), జనవరి 23 :**
77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు చేపట్టిన తుది ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ సంయుక్తంగా పుట్టపర్తిలోని పోలీస్ పరేడ్ మైదానాన్ని సందర్శించి సమీక్షించారు. వేడుకల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు.
ప్రజలు, విఐపిలు వేడుకలను సౌకర్యంగా వీక్షించేందుకు సరైన సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, తగినన్ని తాగునీటి సౌకర్యాలు, పారిశుద్ధ్య ఏర్పాట్లు కల్పించాలని ఆదేశించారు. వేదిక నిర్మాణం, ప్రవేశ మార్గాలు, నిష్క్రమణ దారులు స్పష్టంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసే ప్రదర్శన శకటాలు, అవగాహన స్టాళ్ల రూపకల్పన ఆకర్షణీయంగా ఉండాలని, ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు స్పష్టంగా తెలియజేసేలా రూపొందించాలని సూచించారు. అన్ని శాఖలు ఒకే లక్ష్యంతో పనిచేస్తేనే వేడుకలు విజయవంతంగా నిర్వహించగలమని పేర్కొన్నారు. పరేడ్ మార్చ్‌పాస్ట్, ధ్వజారోహణ కార్యక్రమాలు క్రమబద్ధంగా, సమయపాలనతో జరిగేలా పూర్తి స్థాయి ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. పాల్గొనే బృందాల రిహార్సల్స్ పకడ్బందీగా నిర్వహించాలని, అవసరమైన సాంకేతిక సదుపాయాలు ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జిల్లాకు గౌరవం తీసుకొచ్చేలా ఉండాలంటే అన్ని ప్రభుత్వ శాఖల మధ్య పక్కా సమన్వయం అత్యవసరమని, ప్రతి అధికారి తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.


పుట్టపర్తిలోని పెరేడ్ గ్రౌండ్‌ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, ఎస్పీ ఎస్. సతీష్ కుమార్

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**ముదిగుబ్బ (తెలుగోడు), జనవరి 23 :**
ముదిగుబ్బ మండలంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిగుబ్బ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు సేవా కార్యక్రమాలు చేపట్టారు. మండల టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థినిలకు మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అంతకుముందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు నోటు పుస్తకాలను అందజేసి వారి చదువుకు ప్రోత్సాహం అందించారు.
ఈ సందర్భంగా తుమ్మల మనోహర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖలో నారా లోకేష్ చేపట్టిన విప్లవాత్మక మార్పులను వివరించారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉపాధ్యాయుల శిక్షణ, డిజిటల్ విద్యను ప్రోత్సహించేలా అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల స్థాయి పెంచేందుకు ఆధునిక తరగతి గదులు, స్మార్ట్ బోర్డులు, విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, యూనిఫార్ములు, ఇతర సదుపాయాలు అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత నారా లోకేష్?కే దక్కుతుందన్నారు.


బాలికల ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న తుమ్మల మనోహర్

అదేవిధంగా పదవ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించి మంచి ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని సూచించారు. విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని, అందుకే ప్రభుత్వం విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థినిలు పాల్గొన్నారు. నారా లోకేష్ జన్మదినాన్ని సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం స్ఫూర్తిదాయకమని పలువురు అభిప్రాయపడ్డారు.

## రక్తదాన శిబిరంలో పాల్గొన్న కూటమి కార్యకర్తలు నాయకులు

**తనకల్లు (తెలుగోడు), జనవరి 23 :**
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి. యుగళం రథసారథి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు జన్మదినం సందర్భంగా కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో తనకల్లు కూటమి కార్యకర్తలు, నాయకులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ శిబిరానికి భారీ స్పందన లభించింది. కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.


రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట

## నల్లమాడ నుంచి సర్కిల్ కార్యాలయం తరలించొద్దు

### అఖిలపక్ష నేతల ఆందోళన, ధర్నా..

**నల్లమాడ (తెలుగోడు), జనవరి 23 :**
నల్లమాడలో 2000 సంవత్సరంలో ఏర్పాటు చేసిన సర్కిల్ కార్యాలయాన్ని ఓడీసీకి తరలించనున్నట్లు సమాచారం రావడంతో ప్రజల్లో ఆందోళన రేకెత్తింది. గతంలో నియోజకవర్గ కేంద్రం తొలగించబడి, ప్రస్తుతం సర్కిల్ కార్యాలయం కూడా నల్లమాడ నుండి పోతే మండల భవిష్యత్తు మీద తీవ్ర ప్రభావం ఉంటుందని అఖిలపక్ష నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వైసీపీ, కాంగ్రెస్, సిపిఐ, బీసీ, ఎస్టీ సంఘాల నేతలు సర్కిల్ కార్యాలయం ముందు రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ "సర్కిల్ కార్యాలయాన్ని తరలిస్తే, మండల వ్యాప్తంగా విస్తృత ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. నల్లమాడలోనే అధికారులు విధులు కొనసాగించాలి" అని స్పష్టం చేశారు. సర్కిల్ కార్యాలయాన్ని తొలగించవద్దు అంటూ పలు నినాదాలు చేశారు.
సర్కిల్ కార్యాలయం తరలింపు నిర్ణయం తప్పనిసరిగా పునఃసమీక్షించి పోలీస్ అధికారులు వారి నిర్ణయాన్ని తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వైసీపీ కన్వీనర్ ఆదినారాయణ రెడ్డి, కాంగ్రెస్ కన్వీనర్ గౌస్ బాషా, సిపిఐ రైతు సంఘం నాయకులు చంద్ర, రాష్ట్ర బీసీ సంయుక్త కార్యదర్శి పౌరకల రమణ, ఎస్టీ నాయకులు రాజేంద్ర నాయక్, మంగే నాయక్, నారాయణస్వామి నాయక్, షంషీర్, పౌరకల రామాంజి, నరసింహారెడ్డి, ఏఎన్ చంద్రశేఖర్ రెడ్డి, గంగిరెడ్డి, వంకర కుంట సర్పంచ్ కుల్లాయప్ప, గుడిసి చంద్రహాస్ రెడ్డి, తిరుపాల్ రెడ్డి తదితరులు ఎస్పై సతీష్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు.



నిరసన వ్యక్తం చేస్తున్న అఖిలపక్ష నాయకులు



రోడ్డుపై ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం


ఇంటి పట్టాల కోసం తరలి వెళ్లిన లబ్ధిదారులు

## ఇళ్ల పట్టాల కోసం తరలి వెళ్లిన లబ్ధిదారులు

**అమరాపురం ( తెలుగోడు) జనవరి 23.**
మండల పరిధిలో అన్ని గ్రామ పంచాయతీలలో ఇళ్ల పట్టాల కోసం లబ్ధిదారులు మడకశిరలో జరిగిన కార్యాక్రమానికి తరలివెళ్లారు. మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం మడకశిరలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్, సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చేతులు మీదుగా అమరాపురం మండలంలోని అన్ని పంచాయతీల లబ్ధిదారులకు ఇంటి పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రత్నమ్మ నరసింహమూర్తి, మండల కన్వీనర్ కృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శి నాగరాజు మడకశిర బీసీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్ మాజీ మండల్ కన్వీనర్ శివ రుద్రప్ప సింగిల్ విండో అధ్యక్షులు గణేష్ డైరెక్టర్ దాదా పీర్ ధనుంజయ, డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, వీరప సముద్రం మంజునాథ్, వలస పంచాయతీ కన్వీనర్ బిఎస్ నాగరాజు , మీసేవ నిరంజన్, వి, అగ్రహారం పంచాయతీ కో కన్వీనర్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కందుల కొనుగోలును ప్రారంభించిన దృశ్యం

## కందుల కొనుగోలు ప్రారంభం

### క్వింటాలుకు రూ.8,000 మద్దతు ధర.. మండల వ్యవసాయాధికారి అబ్దుల్ హక్..

**నల్లమాడ (తెలుగోడు), జనవరి 23 :**
నల్లమాడ మండలంలోని చెరువువాండ్లపల్లి గ్రామంలో ఉన్న ఎఫ్‌పీఓ కార్యాలయంలో కందుల కొనుగోలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయాధికారి అబ్దుల్ హక్ మాట్లాడుతూ నల్లమాడ మండలంలో కంది పంట సాగు చేసిన రైతులు తమ పంటను విక్రయించేందుకు ముందుగా సంబంధిత రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ పూర్తయిన రైతులు చెరువువాండ్లపల్లిలోని ఎఫ్‌పీఓ కార్యాలయానికి తమ కంది పంటను తీసుకొచ్చి విక్రయించవచ్చని తెలిపారు. పంటను విక్రయానికి తీసుకువచ్చే సమయంలో తేమ శాతం 12 శాతం లోపు ఉండేలా రైతులు ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగా ఉన్న పంటకే కొనుగోలు చేపడతామని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఈ ఏడాది కంది పంటకు క్వింటాకు రూ.8,000 మద్దతు ధరను నిర్ణయించిందని ఆయన వెల్లడించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని నేరుగా ఎఫ్?పీఓ ద్వారా విక్రయించి మెరుగైన ధర పొందాలని సూచించారు. ఈ కొనుగోలు కార్యక్రమం ద్వారా రైతులకు మధ్యవర్తులు లేకుండా న్యాయమైన ధర లభిస్తుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బాస్ ఖాన్, పులగంపల్లి సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, బుట్టి నాగభూషణం, నరసింహయ్య, కేశవరెడ్డి, డీలర్ శంకర్, మైలే రామచంద్ర, ఎంపీఈవో విజయ నాయక్, ఎఫ్?పీఓ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఇళ్ల పట్టాల కోసం తరలివెళ్లిన లబ్ధిదారులు

**అగళి (తెలుగోడు), జనవరి 23 :**
మడకశిరలో శుక్రవారం జరిగిన ఇళ్లపట్టాల పంపిణీ కార్యక్రమానికి మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల నుంచి ఇళ్ల పట్టాల లబ్ధిదారులు తరలివెళ్లారు. మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్, సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి చేతులు మీదుగా ఇంటి పట్టాలు పంపిణీ చేశారు.


కల్చరల్ సెల్ అధ్యక్షుడు రాజన్న ఆధ్వర్యంలో తరలివెళ్లిన లబ్ధిదారులు

## గిరిజన విద్యకు ప్రత్యేక గౌరవం

### గవర్నర్ బంగ్లాలో నిర్వహించే అట్ హోమ్ కార్యక్రమంలో పాల్గొనాలని ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సతీష్‌కు ప్రత్యేక ఆహ్వానం..

**నల్లమాడ (తెలుగోడు), జనవరి 23 :**
గిరిజన విద్యాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తోందనడానికి నిదర్శనంగా రిపబ్లిక్ డే సందర్భంగా విజయవాడలోని రాష్ట్ర గవర్నర్ బంగ్లాలో నిర్వహించనున్న అట్ హోమ్ కార్యక్రమానికి నల్లమాడ ఎస్టీ ఆశ్రమ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నెడిగల్లు సతీష్‌కు ప్రత్యేక ఆహ్వానం అందింది. గిరిజన విద్యార్థుల సంక్షేమం, ఆశ్రమ పాఠశాల విద్యా ప్రమాణాల మెరుగుదలలో ఆయన అందిస్తున్న సేవలను గుర్తించి ఈ ఆహ్వానం పంపినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ప్రతి ఏటా గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ బంగ్లాలో అట్‌హోమ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమానికి పరిపాలన, విద్య, సామాజిక సేవ, గిరిజన సంక్షేమం వంటి రంగాల్లో విశేష సేవలు అందించిన వ్యక్తులను ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించడం ప్రభుత్వ సంప్రదాయం. ఈ నేపథ్యంలో ఆశ్రమ పాఠశాలల ద్వారా గిరిజన విద్యార్థులను అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చే దిశగా సమర్థవంతంగా పనిచేస్తున్న సతీష్‌ను ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించింది. ప్రభుత్వం అమలు చేస్తున్న గిరిజన సంక్షేమ, విద్యా విధానాలను క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు చేయడంలో సతీష్ కీలక పాత్ర పోషిస్తున్నారని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. విద్యార్థుల హాజరు పెంపు, డ్రాప్‌ఔట్ తగ్గింపు, పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించడం, విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో ఆయన చేసిన కృషి ప్రశంసనీయం అని తెలిపారు.



ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు నెడిగల్లు సతీష్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ బంగ్లా నుంచి ఆహ్వానం అందడం తనకు అత్యంత గౌరవంగా ఉందని, ఇది తన వ్యక్తిగత కృషికి కాకుండా ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల వ్యవస్థకు, గిరిజన విద్యాభివృద్ధికి లభించిన గుర్తింపుగా భావిస్తున్నానన్నారు. ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని మరింత బాధ్యతగా తీసుకుని పనిచేస్తానని స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతాల్లో చదువుతోనే సామాజిక మార్పు సాధ్యమవుతుందని, విద్యార్థులు మంచి భవిష్యత్తు నిర్మించుకునేలా ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఆహ్వానం తనకు మరింత ప్రోత్సాహాన్ని అందించిందని, ఆశ్రమ పాఠశాలను ఆదర్శ విద్యా సంస్థగా తీర్చిదిద్దేందుకు మరింత కృషి చేస్తానని తెలిపారు. ప్రధానోపాధ్యాయుడికి లభించిన ఈ గౌరవంతో నల్లమాడ మండలంలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ, ఇది మొత్తం మండలానికే గర్వకారణమని పేర్కొన్నారు.


మాట్లాడుతున్న ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాల అసోసియేషన్ తాలూకా కార్యదర్శి విశ్వనాథ్ రెడ్డి

## ఆదోని ప్రత్యేక జిల్లా సాధనకు ప్రైవేట్ పాఠశాలల మద్దతు

### స్వచ్ఛందంగా స్కూళ్ల బంద్

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 23 :**
ఆదోని ప్రత్యేక జిల్లా సాధన లక్ష్యంగా జేఏసీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించనున్న బంద్?కు పెద్దకడబూరు మండలంలోని ప్రైవేట్ పాఠశాలలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా శుక్రవారం పెద్దకడబూరులో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య అసోసియేషన్ నాయకులు సమావేశమయ్యారు. మండలంలోని ప్రైవేట్ పాఠశాలలను స్వచ్ఛందంగా బంద్ చేస్తున్నట్లు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య అసోసియేషన్ తాలూకా కార్యదర్శి విశ్వనాథ్ రెడ్డి వెల్లడించారు. ఆదోని ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక జిల్లా అవసరమని, దీనివల్ల ప్రజలకు మెరుగైన పరిపాలనతోపాటు ప్రభుత్వ సేవలు సులభంగా అందుబాటులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. ఆదోని జిల్లా సాధన ఉద్యమానికి తమ సంఘం ప్రారంభం నుంచే మద్దతుగా నిలుస్తోందని, ఈ బంద్ ద్వారా ప్రజలలో అవగాహన పెంచడమే లక్ష్యమని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య అసోసియేషన్ ఆధ్వర్యంలో తీసుకున్న ఈ నిర్ణయానికి మండలంలోని అన్ని ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరిస్తున్నట్లు తెలిపారు. జేఏసీ పిలుపునకు అనుగుణంగా విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మూసివేయడం ద్వారా ఉద్యమానికి సంఘీభావం తెలుపుతున్నామని విశ్వనాథ్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య అసోసియేషన్ నాయకులు గోవిందరెడ్డి, శేఖర్, ఉసేని, పరుశురాం తదితరులు పాల్గొని ఆదోని జిల్లా సాధన ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## పశు వైద్య కేంద్రానికి మందులు సరఫరా చేయాలి

**కోసిగి (తెలుగోడు), జనవరి 23 :**
పశు వైద్య కేంద్రాలకు సరిపడా మందులు సరఫరా చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా నాయకులు రాముడు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు కోసిగి మండల ఏడి సుబ్బారెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మండలంలో గొర్రెల మేకలు 22,000 జీవాలు ఉన్నాయి వీటికి నట్టల మందు అర కోర మాత్రమే పశు వైద్య కేంద్రానికి సరఫరా చేస్తుందని ఆయన అన్నారు.అన్ని రకాల మందులు పశు వైద్య కేంద్రానికి ప్రభుత్వం సరఫరా చేయడం లేదని తెలిపారు.క్యాలెండర్ ప్రకారం జనవరి నెలలో పి.పి ఆర్ వ్యాక్సిన్ వేయాల్సి ఉండగా పశువైద్య కేంద్రంలో మందులు ఎక్కడ అందుబాటులో లేదని అన్నారు. దీనివల్ల పెంపొందారుల తీవ్ర ఆందోళన చెందుతున్నారని అంతే కాకుండా ఆర్థికంగా భారం పడి నష్టపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.అధిక వర్షాలకు గొర్రెలు మేకలు చనిపోయిన ఇంత వరకు నష్టపరిహారం కూడా అందించలేదు ఇప్పుడు ప్రభుత్వం ప్రకటించిన పశు బీమా పథకంలో గొర్రెల ప్రమాదంలో చనిపోతే 6000 ఇస్తామని చెప్పడం వల్ల గొర్రెల పెంపకం దారులు ఇన్సూరెన్స్ చేయించుకునేందుకు ముందుకు రావడంలేదని దీనిని 10 వేలకు పెంచాలని ఆయన [illegible] కోరారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పశు బీమా పథకానికి అధిక నిధులు కేటాయించి ఫ్రీ ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని అదే విధంగా పశువైద్య కేంద్రానికి జీవాలకు సరిపడా అన్ని రకాల మందులు,పిపిఆర్ వ్యాక్సిన్ వెంటనే సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.


వినతిపత్రం అందిస్తున్న గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా నాయకులు రాముడు


జాతీయ రహదారిపై బోల్తా పడిన కారు

## కారు బోల్తా.. ఇద్దరి మృతి

### మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 23 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని హనుమాపురం గ్రామ బస్టాప్ సమీపంలో 167వ జాతీయ రహదారిపై కారు బోల్తా పడి శుక్రవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. అతివేగంగా వెళ్తున్న కారు అదుపుతప్పి బోల్తా పడటంతో మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఆదోని పట్టణానికి చెందిన గాలిబ్ మున్షీ, షేక్ షాబీర్ బాషా ఈ ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందారు. అదే కారులో ప్రయాణిస్తున్న కపిటాళ్ గౌస్, మహమ్మద్ ఇలియాజ్ తీవ్ర రక్తగాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వివరాల ప్రకారం ఆదోని నుంచి నందవరం మండలం ముగతి గ్రామ సమీపంలోని పీడీఎస్ రైస్ గోదాం వద్దకు పనిమీద బయలుదేరిన ఈ నలుగురు, 167వ జాతీయ రహదారిలో హనుమాపురం గ్రామ బస్టాప్ సమీపానికి చేరుకునే సమయంలో కారు అతివేగంతో వెళ్తూ అదుపుతప్పింది. దాంతో కారు రోడ్డుపక్కన పలుమార్లు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న షేక్ షాబీర్ బాషా, డ్రైవర్ పక్కన సీటులో కూర్చున్న గాలిబ్ మున్షీ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. వెనుక సీటులో ఉన్న కపిటాళ్ గౌస్, మహమ్మద్ ఇలియాజ్లకు తీవ్ర రక్త గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే చుట్టుపక్కల వారు అప్రమత్తమై పోలీసులకు సమాచారం అందించడంతోపాటు గాయపడిన వారిని 108 అంబులెన్స్ ద్వారా ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న ఏఎస? శివరాములు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. గాయపడిన కపిటాళ్ గౌస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదానికి అతివేగమే కారణమని ప్రాథమికంగా నిర్ధారించారు.


రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన షేక్ షాబీర్ బాషా, గాలిబ్ మున్షీ

## లోకేష్ జన్మదినం సందర్భంగా ఉచిత రక్తదాన శిబిరం

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 23 :**
విద్యా, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని మంత్రాలయం టీడీపీ ఇన్ చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో కోసిగిలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ బాబురావు, పెద్దకడబూరు మండల టీడీపీ సీనియర్ నాయకులు గవిగట్టు ఈరన్న, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడిగుడ్ల ఏసేపు, టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున, సొసైటీ ఛైర్మన్లు తలారి మీ సేవ ఆంజనేయులు, కందనాతి నరసప్ప, కోసిగి మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు బొగ్గుల తిక్కన్న, ఆర్టీఎస్ తాలూకా కన్వీనర్ దశరథ రాముడు, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మొట్రు రామాంజనేయులు, టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మునెప్ప, ఆయా గ్రామాల టీడీపీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దకడుబూరు మండలంలోని అన్ని గ్రామాల నుంచి యువకులు భారీ సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రక్తదానం ద్వారా అనేక ప్రాణాలు రక్షించవచ్చని, యువత ఇలాంటి సేవా కార్యక్రమాల్లో మరింత చురుగ్గా పాల్గొనాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ సేవా కార్యక్రమంలో టీడీపీ నాయకులు హనుమాపురం బీపీ ఈరన్న, నరసింహులు, నర్సిరెడ్డి, దాసప్ప, నరసింహులు, నరసన్న, హులికన్వి సత్యన్న, ఓబులేష్, మహదేవ, నర్సప్ప మురళి, రాఘవరెడ్డి, బోయ వెంకన్న, కంబళదిన్నె శంకర్, ఈరన్న, చెన్నకేశవ, రామ్మూర్తి, గంగులపాడు బాషా, సోమన్న, గవిగట్టు ముని, బుట్టి నరసయ్య, బాపులదొడ్డి నాగరాజు, కేశవ, శ్రీరాములు, తారాపురం నరసింహులు తదితరులు పాల్గొన్నారు.


రక్తదానం చేసిన టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున


రక్తదానం చేస్తున్న దృశ్యం


రక్తదాన చేసిన టీడీపీ నేత మొట్రు రామాంజనేయులుకు పళ్ల రసం ఇస్తున్న టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్ర రెడ్డి


రక్తదానం చేసిన టీడీపీ యువనేతలు, కార్యకర్తకు ప్రశంసా పత్రం అందజేస్తున్న ఇన్‌చార్జ్ రాఘవేంద్ర రెడ్డి

## నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు

**కౌతాళం (తెలుగోడు), జనవరి 23 :**
తెలుగు ప్రజల భవిష్యత్తు యువ నాయకుడు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఉరుకుంద ఈరన్న మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చెన్న బసప్ప స్వగృహంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఊరుకుంద ఈరన్న మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చెన్న బసప్ప మాట్లాడుతూ యువగళం' పాదయాత్రలో ప్రజల కష్టాలను కళ్లారా చూసి, నేడు మంత్రిగా ఆ సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తు రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా, ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుస్తూ, పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి వసతులు కల్పిస్తున్న ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాల కోసం మీరు చూపిస్తున్న చొరవ భావి తరాల భవిష్యత్తుకు లోకేష్ బంగారు బాటలు వేస్తున్నారన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, రాష్ట్ర పునర్నిర్మాణంలో మీరు సాగిస్తున్న ప్రయాణం అద్భుతం. ఐటీ మరియు ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఆంధ్రప్రదేశ్?ను అగ్రపథాన నిలిపేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి, ఐటీడవిద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థినిలకు జామెంట్రీ బాక్స్ , ప్యాడ్ అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం రాజు మరియు కురుగోడప్ప , కాశీ విశ్వనాథ్, ఎరిగేరి మాజీ సర్పంచ్ శేఖర్ కామవరం మాజీ సర్పంచ్ రంగస్వామి, మంజునాథ్, అబ్దుల్ రహిమాన్, రాజబాబు సిద్దు, కోడిగుడ్ల రామాంజి, డెంగీ రఘురాం, చిరంజీవి, బుగ్గి నాగప్ప, పింజారి నబి, బీజేపీ రామచంద్ర, బదనే హాల్ ఉమేష్ గౌడ్, జనసేన నాయకులు బాషా, సులేకేరి, హనుమంత రెడ్డి, శివరామరెడ్డి , తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.


చెన్న బసప్ప నివాసంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న టిడిపి నాయకులు


కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులకు జామెంట్రీ బాక్స్ , ప్యాడ్స్ అందిస్తున్న నేతలు. భోజనాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

## రక్తదాన శిబిరానికి విశేష స్పందన

**కోసిగి (తెలుగోడు), జనవరి 23 :**
మంత్రి నారా లోకేష్ 44వ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక కోసిగి మండలంలోని రేణుక ఎల్లమాంబ దేవి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు ముత్తురెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి మంత్రాలయం నియోజకవర్గంలోని 4 మండలాల టిడిపి కార్యకర్తలు హాజరై రక్తదానం చేశారు. రాష్ట్ర ఐటీ విద్యా శాఖ మంత్రిగా రాష్ట్రానికి ఎనలేని సేవలు అందిస్తున్న లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.నారా లోకేష్ నాయకత్వంలో దేశంలో ఉన్నటువంటి పలు ఐటీ సంస్థలు మన ఆంధ్ర రాష్ట్రం వైపు చూస్తున్నాయనీ, ఆ ఐటీ సంస్థలను స్థాపించి లక్షలాదిమందికి ఉపాధి కల్పించిన ఘనతకు లోకేష్ కే దక్కుతుందన్నారు.మంత్రాలయం నియోజకవర్గంలో దాదాపు 259 మంది టిడిపి కార్యకర్తలు లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ ఆధ్వర్యంలో రక్తదానం చేశారు. అదే విధంగా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోసిగయ్య, జక్కనగేని. వెంకటేశ్వర్లు, అరివిలి.వీరేష్ ,నర్సిరెడ్డి,తోవి. రామకృష్ణ,ఉప్పలపాటి. అర్జున్, మండల ఆర్ఎంపీ డాక్టర్ల సంఘం,మరియు నాలుగు మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


రక్తదాన శిబిరానికి తరలివస్తున్న నాయకులు


లోకేష్ జన్మదినం సందర్భంగాకేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు. రక్తదానం చేస్తున్న టిడిపి నాయకులు


శ్రీ గంగాభవాని మాత

## శ్రీ గంగాభవాని దేవాలయంలో వసంత పంచమి పూజలు

**ఆదోని (తెలుగోడు), జనవరి 23 :**
ఆదోనిలో వెలసిన శ్రీ గంగాభవాని మాత ఆలయంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రోజున ఆలయ అర్చకులు సత్యనారాయణ స్వామి, మధుసూదన్ రావు అమ్మవారిని సరస్వతి దేవి రూపంలో అలంకరించారు. పాలాభిషేకం గావించారు. ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించి తరించారు.


బంద్ నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం ఇస్తున్న కౌతాళం జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు


## ఆదోని జిల్లా బంద్‌కు అందరూ సహకరించాలి

**కౌతాళం (తెలుగోడు), జనవరి 23 :**
శనివారం జరుగుతున్న ఆదోని జిల్లా బంద్‌కు కౌతాళంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు, వ్యాపారస్తులు హోటల్ యజమానులు, షాపుల వారు, కిరాణా షాపుల వారు, బీడీ బంకుల వారు కాయగూరలు అమ్మే వ్యాపారస్తులు పూర్తిగా సహకరిస్తారని కౌతాళం జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు కోరారు. స్వచ్ఛందంగా బంద్ పాటించాలని కౌతాళం జాయింట్ యాక్షన్ కమిటీజాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు శేషారెడ్డి, కౌతాళం మండలం అధ్యక్షులు దేశాయ్ ప్రహ్లాద చారి, లింగారెడ్డి, సూరి, కౌతాళం సర్పంచ్ పాల్ దినకర్, నర్సారెడ్డి, అబ్దుల్ సమద్ కోరారు.


ఆదోని బంద్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న జేఏసీ నాయకులు

## ఆదోని బంద్ పోస్టర్లు ఆవిష్కరణ

**కోసిగి (తెలుగోడు), జనవరి 23 :**
కోసిగి మండల కేంద్రంలో ఆదోని బంద్ కరపత్రాలు శుక్రవారం విడుదల చేశారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు యస్.ఈరేష్, కోసిగయ్య మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న ఆదోని ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని,ఆదోనిని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో 24వ తేదీ నాడు కోసిగిలో బంద్' కు పిలుపు నిచ్చారు.ఈ బంద్ శాంతియుతంగా జరుగుతుందన్నారు. వర్తక,వ్యాపార సంస్థలు,విద్యా సంస్థలు,రవాణా రంగ కార్మికులు,రాజకీయ పార్టీలు మరియు మేధావులు స్వచ్ఛందంగా బంద్ చేసి బందులో పాల్గొని ఈ పోరాటానికి ప్రతి ఒక్కరు మద్దతు తెలపాలని అన్నారు. మన ప్రాంత భవిష్యత్తు కోసం,రాబోయే తరాల బాగు కోసం మన కోసిగి ప్రజల జీవితాలను మార్చేది, వ్యవసాయ,వ్యాపార,వాణిజ్య, పారిశ్రామిక రంగాల్లో గొప్ప అభివృద్ధికి దోహదం చేసేది,విద్యాభివృద్ధి,వైద్య రంగాలలో ప్రజలకు గొప్ప సేవలు అందించేందుకు సౌకర్యాల ఏర్పాటు,చేసేది యువత,నిరుద్యోగులకు వేలాది ఉద్యోగాలు కల్పించే అవకాశం ఆదోని జిల్లా అయితేనే మన భవిష్యత్తు మారుతుందని అన్నారు. బంద్‌ను అందరూ కలిసికట్టుగా జయప్రదం చేయాలని అన్నారు.


నోటీసు అందిస్తున్న జేఏసీ నాయకులు

## శ్రీశైల మల్లన్న అన్నప్రసాద పథకానికి విరాళం

**శ్రీశైలం( తెలుగోడు) జనవరి 23:**
శ్రీశైలం మహా క్షేత్రంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి నిత్య అన్నప్రసాద పథకానికి తాడిపత్రికి చెందిన ఎం శివనాగిరెడ్డి రూ. 1,00,116 విరాళాన్ని అందించారు ఈ విరాళాన్ని ఆలయ అధికారులు స్వీకరించి విరాళానికి సంబంధించిన రసీదుతో పాటు స్వామి అమ్మవార్ల ప్రసాదాలు ఇచ్చి దాతను ప్రోత్సహించారు.



లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**రామకుప్పం (తెలుగోడు), జనవరి 23 :**
రామకుప్పం మండలంలో రాష్ట్ర ఐటీ ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 43వ జన్మదిన వేడుకలను కూటమి నేతలు ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం మండలంలోని అనిగానూరు, విజాలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గోవిందపల్లి గ్రామానికి చెందిన గోవిందప్ప కుమారుడు సుభాష్ ప్యూరిఫైయర్ వాటర్ ఫిల్టర్ ను పాఠశాలకు వితరణ చేశారు. అన్న క్యాంటీన్ లో విందు భోజనం పేదలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీతాపతి, రామ్మూర్తి, సుబ్రి, ఎస?ంసి చైర్మన్ బీరప్ప, కృష్ణారెడ్డి, రమేష్ బాబు, నరసింహులు,ఉపాధ్యాయులు, రమేష్ నాగేశ్వరరావు ఆదిశేషయ్య తదితరులు పాల్గొన్నారు.



పిల్లలకు ప్యాడ్స్ అందిస్తున్న దృశ్యం

## వసంత పంచమి వేడుకలు

**ఎచ్చెర్ల (తెలుగోడు), జనవరి 23 :**
మండలంలోని కుశలపురం పంచాయతీలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో అక్షయ సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం వసంతి పంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు జరిపారు. సరస్వతి దేవి విగ్రహానికి ప్రత్యేక పూజలు జరిపి, పుస్తకాలు, పెన్నులు, అట్టలు, కంపేర్ బాక్స్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అక్షయ సేవా సమితి అధ్యక్షులు బొడిగి.మధు, సుర సురేష్ కుమార్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు, క్రమశిక్షణతో విద్యాభ్యాసించి ఉన్నత స్థానంలో నిలవాలని కోరారు పేర్కొన్నారు.గ్రామ యువ నాయకులు పేడాడ బాలమురళీకృష్ణ, జి.షణ్ముఖరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు కుప్పిలి బ్రహ్మాజీ, కూన శ్రీరాములు, ప్రసాదు, సతీష్, పైడి మోహన్ రావు, ప్రసాదు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## నాడు నిలుపుదల చేశారు .. నేడు పునరుద్ధరణ మరిచారు..

*గిరిజన లబ్దిదారుడి ఆవేదన ..*

**హిరమండలం (తెలుగోడు), జనవరి 23 :**
ప్రభుత్వం నిరుపేదలను ఆర్థికంగా చేయూత అందించడానికి అమలు చేస్తున్న ఫించన్ పథకం సమగ్ర కార్యాచరణ లేకపోవడం లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇందుకు మండలం లోని భగీరథపురం గ్రామానికి చెందిన గిరిజన వృద్దుడు దీని స్థితి అద్దం పడుతోంది. గ్రామం లోని గిరిజన కుటుంబానికి చెందిన కొత్తూరు రాములమ్మ కు వితంతు , ఆమె కుమారుడు ప్రకాశరావుకి వృద్ధాప్యం ఫించన్ మంజూరయ్యాయి. గిరిజనులకు వృద్ధాప్య పించన్ 50 సంవత్సరాలు అర్హత తో ఆమె కుమారుడికి ఫించన్ మంజూరయ్యాంది.సుమారు



ఐదు సంవత్సరాల కుమారుడు ఫించన్ సొమ్ము తీసుకోవడం జరిగింది. ఒకే కుటుంబం లో రెండు ఫించన్ లబ్దిదారులు ఉండకూడదని ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు కుమారుడు ఫించన్ నిలుపుదల చేశారు.కుటుంబంలోని తల్లి మరణించి సుమారు మూడు సంవత్సరాలు గడిచినప్పటికీ కుమారుడు ప్రకాశరావు వృద్ధాప్యం ఫించన్ అధికారులు పునరుద్ధరణ చేయకపోవడం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల బహిర్భూమికి వెళ్లిన సమయంలో పాము కాటు గురై ప్రకాశ రావు అనారోగ్యంతో మంచం పట్టారు. ఒక వైపు అనారోగ్యం, మరొక వైపు వృద్ధాప్యం వలన ఆర్థిక సమస్య తో కష్టతరమైన జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు.రెండు సంవత్సరాలు గా ఫించన్ పునరుద్ధరణ చేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు మొర పెట్టుకున్నా స్పందన కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైన అధికారులు స్పందించి ఫించన్ పునరుద్ధరణ చేసి ఆదుకోవాలని లబ్దిదారుడు ప్రకాశ రావు

## జాతీయ ఓటర్ల దినోత్సవం

**తహసిల్దార్ సంజీవరెడ్డి**

**దువ్వూరు (తెలుగోడు), జనవరి 23 :**

దువ్వూరు తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంజీవరెడ్డి , డిప్యూటీ తహసిల్దార్ వేణుగోపాల్, కార్యాలయ అధికారులు, సిబ్బంది, బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సంజీవరెడ్డి బూత్ లెవెల్ అధికారులు, సిబ్బంది చేత ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు యొక్క ప్రాధాన్యతను వారికి వివరించారు. ప్రతి అర్హుడైన పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేయించుకోవాలని ఆయన తెలిపారు. బి ఎల్ వో లు ఓటర్ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని అర్హులైన యువతి, యువకులకు అవగాహన కలిగించి ఓటరుగా నమోదు చేసేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. నేటి యువత ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొని బాధ్యతాయుతమైన ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ వేణుగోపాల్, రెవిన్యూ ఇన్స్పెక్టర్, జాన్సన్, మండల సర్వేయర్ మదన్ కుమార్ రెడ్డి, ఏ ఎస్ ఓ గురు మోహన్, జూనియర్ అసిస్టెంట్ షేక్ చాందిని, వీఆర్వోలు, బిఎల్వోలు, వీఆర్ఓలు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి యువ కెరటం నారా లోకేష్

## విద్యా ప్రమాణాల అభివృద్ధికి కృషి .. ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు.. ప్రొద్దుటూరు పట్టణ టిడిపి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్..

**ప్రొద్దుటూరు (తెలుగోడు), జనవరి 23 :**
రాష్ట్ర అభివృద్ధికి ఐటీ టెక్నాలజీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు సేవలు ఎనలేనివని ప్రొద్దుటూరు పట్టణ టిడిపి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ కొనియాడారు. శుక్రవారం తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ టీడీపీ అధ్యక్షులుచల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, చల్లా రాజగోపాల్ యాదవ్ రోగులకు, గర్భిణీలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారని, విద్యా విధానంలో సమూల మార్పులు, ఐటీ కంపెనీలు తెప్పించి యువతకు ఉపాధి కల్పిస్తున్నారని ఆయన వివరించారు. ప్రస్తుతం ప్రొద్దుటూరు లో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, భవిష్యత్తులో నూతన కూరగాయల మార్కెట్ పనులు ప్రారంభం కానున్నాయని ఆయన వివరించారు. కూటమి



పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న పట్టణ టిడిపి అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్

ప్రభుత్వంతోనే ఏపీ, ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తోనే ప్రొద్దుటూరు అభివృద్ధి జరుగుతున్నదని ఆయన స్పష్టం చేశారు.

**రక్తదానం చేసిన డాక్టర్ మణికంఠ, రాఘవ ..**

మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో భాగంగా శుక్రవారం టిడిపి పట్టణ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకల్లో భాగంగా పట్టణానికి చెందిన డాక్టర్ మణికంఠ, రాఘవ రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ అహమ్మద్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామి రెడ్డి, కౌన్సిలర్లు కంకర గౌస్, నూరి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ సుజాత తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న డాక్టర్ మణికంఠ రాఘవ.తో మాట్లాడుతున్న చల్లా రాజగోపాల్ యాదవ్
రక్తదానం చేస్తున్న యువకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరద. చల్లా రాజగోపాల్ యాదవ్

## ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు

**విచారణ చేపట్టిన రెవెన్యూ అధికారులు.**

సంగం జనవరి 23.
సంగం చెక్‌పోస్టు సమీపంలో పొలాల్లో జరుగుతున్ననిర్మాణం పనులను అధికారులు పరిశీలించారు. ప్రభుత్వ భూములలో పనులు జరుగుతున్నాయని వారు నిర్ధారించారు. ఎన్‌హెచ్ రోడ్డుకు సంబంధించి ఇటీవల వివాదాస్పదంగా మారిన నేపథ్యంలో ఎన్‌హెచ్ అధికార యంత్రాంగం సర్వే చేసి ప్రభుత్వ భూమి ఉన్నంతవరకు నంబర్ రాళ్లు పాతించారు. ఆ భూమికి సంబంధించి హద్దులుగా స్తంభాలను ఏర్పాటు చేశారు. పొలాల్లో నిర్మాణం చేపట్టిన వ్యాపారస్తులు నంబర్ రాళ్ళను తొలగించి నివాసాలకు పిల్లర్లు ఏర్పాటు చేశారు.

ఈ స్థలాన్ని యజమానికి ఐదు సంవత్సరాలు లీజుకు ఇచ్చామని నెలకి రూ. 5,000 వంతున జమ చేయాలని అగ్రిమెంట్ రాయించినట్లు తెలుస్తోంది. ఇక్కడ నిర్మాణం చేపడుతున్న భవనాలకు 25 లక్షల రూపాయల ఎస్టిమేషన్ వేశారు. నెలకి 5000 వంతున ఐదు సంవత్సరాలకు లీజు ఇవ్వడం అంటే స్థలం యజమానికి ఏ మాత్రం ముడుపులు అందాయో స్పష్టంగా అర్థంఅవుతోంది.

పొలాలు సాగుపడు సాగుతుంటే పంట కాలువను పూడ్చేసి వ్యాపారాలు ఎలా కొనసాగిస్తారని స్థానిక రైతాంగం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క ఎన్ హెచ్ రోడ్డు సంబంధించిన అధికారులు ఇటీవల కాలంలో ఒక స్థలం వద్ద వివాదం చోటు చేసుకుంది. ఆ సమయంలో అధికార యంత్రాంగం సర్వే చేసి తమ ప్రభుత్వ భూమి ఎంతవరకు ఉన్నదో అంతవరకు సర్వే నంబర్లను రాళ్ళను పాతి హద్దులు ఏర్పాటు చేసుకుంది.




ప్రభుత్వ భూమిలో వెలిసిన నిర్మాణాలు

ఈ వ్యాపారస్తులు నిర్మాణం కోసం హద్దురాళ్లను తొలగించినట్లుగా ఆయకట్టు రైతులు ఆరోపిస్తున్నారు. మరోపక్క రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకొని ఉంటే ఇక్కడ నిర్మాణం పనులు పూర్తిగా ఆపివేయాల్సి ఉంటుంది. ఇక్కడకు వచ్చిన. రెవిన్యూ అధికారులను ఇక్కడ వ్యాపారస్తులు లెక్క చేయలేదని సమాచారం. వంటకాలువకు సంబంధించి పూర్తిగా తొలగించి బాటను ఏర్పాటు చేసినందుకు గాను 90 ఎకరాల రైతులు అల్లాడిపోతున్నారు వ్యవసాయము కొనసాగే సమయంలో సమయస్ఫూర్తిగా సాగునీరు అందించాల్సి ఉంటుంది. ఇలాంటి తరుణంలో పంట కాలమని పూజ చేసి వ్యాపారులు అక్రమంగా నిర్మాణాలు చేపడుతుంటే ఎవరికి చెప్పుకోవాలని రైతాంగం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. దీంతో ఆయకట్టు రైతాంగం సోమవారం గ్రీవెన్స్ సెల్‌లో కలెక్టర్‌కి ఫిర్యాదు చేయనున్నట్లు సమాచారం . ఇకనైనా అధికార యంత్రాంగం స్పందించి ఇక్కడ చేపడుతున్న నిర్మాణాన్ని ఆపేవేయాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు

# మనసున్న మారాజు యువనేత లోకేష్

## మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు .. రాష్టమంతటా పెద్ద పండుగ.. మానవహారంతో శుభాకాంక్షలు తెలిపిన మహిళామణులు.. ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్..

ఉదయగిరి/వింజమూరు తెలుగోడు జనవరి 23
పేదలకు సేవ చేసి వారి సంతృప్తిలో ఆనందించడమే నిజమైన శుభాకాంక్షలు అన్న యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ఉదయగిరి నియోజకవర్గంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు అంబరాన్నంటాయి. వింజమూరు తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో శుక్రవారం నాడు మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఇంగ్లీష్ అక్షరాలతో మానవహారం నిర్వహించి మహిళామణులు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు పెద్దపీట వేస్తూ నాలుగు రకాల సేవలు వారి ముంగిట నిలిచాయి. మహిళల సంక్షేమంలో కీలక పాత్ర పోషించిన మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా నియోజకవర్గంలోని మహిళలు పెద్ద ఎత్తున పార్టీ కార్యాలయానికి చేరుకొని మానవహారం ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నాడు ఐ టి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు పండుగ వాతావరణంలో జరిగిందన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇది పెద్ద పండుగ అన్నారు. తల్లికి వందనం, స్త్రీ శక్తి, ఉచిత గ్యాస్ పథకం, మెగా డీఎస్సీ ద్వారా లబ్ధి చేకూరిన ఉదయగిరి నియోజకవర్గంలోని మహిళలు మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలలో పాల్గొని, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందన్నారు. రాష్ట్ర భవిష్యత్తుకు బాటలు వేయనున్న నాయకుడు మంత్రి నారా లోకేష్ అని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆయన తనయుడు నారా లోకేష్ విద్యాశాఖలో వినూత్న మార్పులు తీసుకువచ్చారన్నారు. అటువంటి నాయకుని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం మై టిడిపి యాప్ వినియోగించడంలో మొదటి స్థానంలో నిలిచిన ఆనంద్ ను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శాలువాతో సన్మానించారు. అనంతరం సుమారు 87 లక్షల రూపాయల విలువ గలిగిన 115 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. మధ్యాహ్నం సుమారు వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు ఎస్సీ,ఎస్టీ పేద మహిళలకు దుత్తలూరు లో చీరలు, వరికుంటపాడు దుప్పట్లు, సీతారాంపురం లో చీరలు మండల నాయకత్వంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరై ఆయన చేతుల మీదుగా మహిళలకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వింజమూరు ఎంపీపీ వనిపెంట హైమావతి, సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, 8 మండలాల కన్వీనర్లు, సీనియర్ నాయకులు, మహిళా మణులు,గ్రామ కమిటీ ,మండల కమిటీ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



నారా లోకేష్ అక్షర క్రమం ఏర్పాటు చేసిన దృశ్యం



మంత్రి లోకేష్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్

## నారా లోకేష్ జన్మదిన సందర్భంగా నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

*కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ. 10వేల ఆర్థిక సహాయం.. ఎమ్మెల్యే కాకర్ల..*

ఉదయగిరి/వింజమూరు తెలుగోడు జనవరి 23
వింజమూరు మండలంలోని నేరేడుపల్లి గ్రామానికి చెందిన గంగపట్ల కొండయ్య గత మూడు నెలల క్రితం అనారోగ్య సమస్యతో అకాల మరణం చెందగా, కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న ఆయన ఆకస్మిక మరణంతో గంగపట్ల కొండయ్య కుటుంబం తీవ్రమైన మానసిక వేదనతో పాటు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. జీవనాధారం కోల్పోవడంతో ఆ కుటుంబ సభ్యులు కష్ట సమయంలో సహాయం కోసం ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ ని ఆశ్రయించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మానవీయతతో స్పందించి, ప్రజాసేవే లక్ష్యంగా ఆ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు. నారా లోకేష్ జన్మదిన వేడుకల శుభసందర్భాన్ని పురస్కరించుకొని, కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ తరఫున గంగపట్ల కొండయ్య కుటుంబానికి రూ.10,000 తక్షణ ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కష్టకాలంలో ఉన్న కుటుంబాలకు సహాయ సహకారాలు అందించడం తమ బాధ్యత అని పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా వీలైనంత మేరకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందిస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్

## మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

*శాసనసభ్యులు కాకర్ల సురేష్ .. మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి..*

**ఉదయగిరి /దుత్తలూరు తెలుగోడు జనవరి 23**
దుత్తలూరులో రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ గళం రథసారథి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామరెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువనేత మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలు మండల కన్వీనర్ ఉండేలా గురువారెడ్డి నరవాడ మాజీ సర్పంచ్ మేకపాటి నాయుడు ఆధ్వర్యంలో పేద ప్రజల సేవలో నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని కొనియాడారు. ముఖ్యంగా మండలంలో ఉన్న పేద గిరిజనులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు సమక్షంలో రాష్ట్ర భవిష్యత్తు యువనేత మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేయడం అలాగే మండలంలోని సుమారు 350 మహిళలకు చీరల పంపిణీ చేయటం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. యువ నేత మంత్రివర్యులు నారా లోకేష్ సహకారంతో రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో నూతన విధానాలతో విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దే విధంగా కృషి చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా రాష్ట్రంలో నూతన పరిశ్రమలు ఏర్పాటుకు ప్రపంచ దేశాల్లో పర్యటించి రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకొని వచ్చి రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా దాదాపుగా 16 వేల పైచిలుకు ఉపాధ్యాయులను భర్తీ చేసినటువంటి ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని అది ఒక యువనేత మంత్రివర్యులు నారా లోకేష్ కే సాధ్యం అని అన్నారు. భవిష్యత్తులో రాష్ట్రంలోనూ నియోజకవర్గంలోనూ మంత్రి నారా లోకేష్ సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటానికి ముఖ్యంగా నియోజకవర్గంలో విద్యా వ్యవస్థను



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్

మరింత బలోపేతం చేసి పేద ప్రజలకు విద్య అందించడానికి కృషి చేస్తానని అన్నారు. ముందుగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు కాకర్ల సురేష్ కు, మాజీ శాసనసభ్యులు కంభం విజయరామరెడ్డి కు ఘన స్వాగతం పలికే శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీంద్రబాబు మాజీ జడ్పిటిసి సభ్యులు చీదర్ల మల్లికార్జున్ కూటమి నాయకులు, పాల్గొన్నారు.



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్

## ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో నేతలు భేటీ

*జిల్లా గ్రంథాలయం చైర్మన్ మేకపాటి శాంత కుమారి.. మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి..*

**వింజమూరు జనవరి 23**
ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్‌ను వింజమూరు మండలంలోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో శుక్రవారం నాడు జిల్లా గ్రంథాలయం చైర్మన్ మేకపాటి శాంతి కుమారి, మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే జిల్లా గ్రంథాలయం చైర్మన్, మేకపాటి శాంతకుమారి, మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం కొద్దిసేపు రాజకీయాల గురించి ఉదయగిరి అభివృద్ధి గురించి చర్చించారు. నియోజకవర్గంలో గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేయాలని మేకపాటి శాంత కుమారికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలియజేశారు.



ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను సన్మానిస్తున్న జిల్లా గ్రంథాలయం చైర్మన్ మేకపాటి శాంత కుమారి, మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి



మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయం చైర్మన్ మేకపాటి శాంత కుమారిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్



బెళుగుప్ప బీసీ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున, మాజీ ఎంపీటీసీ కంచిరాముడు, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి

# అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం

**టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున, మాజీ ఎంపీటీసీ కంచిరాముడు..**

**బెళగుప్ప (తెలుగోడు), జనవరి 23:**
బెళుగుప్ప బీసీ కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం వసంత పంచమిని పురస్కరించుకొని అంగన్వాడీ వర్కర్ తిలోత్తమ ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున, మాజీ ఎంపీటీసీ కంచి రాముడు, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో సరస్వతీ పూజ నిర్వహించి, చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా నాయకుల మల్లికార్జున మాజీ ఎంపీటీసీ కంచరాముడు ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి అంగన్వాడి వర్కర్ తిలోత్తమ, ఆయా చిట్టెమ్మ చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సరస్వతీకి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహిస్తున్నలకరెస్పాండెంట్ శ్రీధర్

# లక్ష్మివిద్యానికేతన్ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు

**పిల్లలకు అక్షరాభ్యాసం చేయించిన ఉపాధ్యాయులు**

**రొళ్ల (తెలుగోడు), జనవరి 23 :**
వసంత పంచమిని పూరస్కరించుకొని శుక్రవారం లక్ష్మి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు నిర్వహించారు.సరస్వతి మాతకు వివిధ పూలమాలలతో చూడముచ్చటగా అలంకరించి పూజలు నిర్వహించారు.అక్షరాభ్యాసానికి విద్యార్థులు, తల్లితండ్రులు.విచ్చేసి భక్తి శ్రద్ధలతో పూజను ఆచరించారు. విద్యార్థులకు తల్లిదండ్రులకు వసంత పంచమి యొక్క విశిష్ఠతను ఉపాధ్యాయులు తెలియజేశారు.మనిషి జీవితంలో ఎదగడానికి, జ్ఞానం, ధనం ముఖ్య పాత్ర పోషిస్తాయని అలాంటిది ఈ రోజు కలిసి రావడం విశేషమన్నారు. జ్ఞా నానికి ప్రతీక సరస్వతీ మాత, ధనానికి ప్రతీక లక్ష్మీదేవి పవిత్రమైన శుక్రవారం కలిసి రావడం చాలా ప్రత్యేకం అన్నారు.అక్షరాభ్యాస కార్యక్రమం తరువాత చిన్నారులకు, పలకలు, బ్యాగులు, మిఠాయిలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తున్న ఉపాధ్యాయులు



లబ్ధిదారులకు ఇంటి పట్టాలు పంపిణీ చేస్తున్న మండల కన్వీనర్ జీకే ఈరన్న, సింగిల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, నాయకులు

# ఇంటి పట్టాలు పంపిణీ చేసిన టిడిపి నాయకులు

**రొళ్ల (తెలుగోడు), జనవరి 23 :**
మడకశిరలో చరిత్ర సృష్టించే సువర్ణ అధ్యాయానికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఇంటి పట్టాలు పంపిణీ కి శ్రీకారం చుట్టారు. ఐటీ,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం నియోజకవర్గంలోని ఐదు మండలాల లబ్ధిదారులకు 10వేల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ మహోత్సవాన్ని చేపట్టారు. ఈసందర్భంగా రోళ్ల మండలంలో లబ్ధిదారులకు మంజూరైనా ఇంటి పట్టాలను శుక్రవారం మడకశిర ప్రభుత్వ జూనియర్ కాలేజ్ వేదికగా పండగ వాతావరణంలో పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ షేక్షావలి, ఆర్ ఐ గిరియప్ప, మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, రాష్ట్ర వక్కలిగా సాధికార కన్వీనర్ విఎం పాండురంగప్ప, కన్వీనర్ జి క్ ఈరన్న సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి,రాష్ట్ర ఏపీఐఐసి డైరెక్టర్ రామక్రిష్ణ, మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడ్,మాజీ క్లస్టర్ ఇంచార్జ్ భరత్, మండల తెలుగు యువత అధ్యక్షులు హేమంత్, క్లస్టర్ ఇంచార్జ్ మంజునాథ్,మండల బిసి సెల్ అధ్యక్షులు నాగరాజు, నియోజకవర్గ సమన్వయ కర్త రంగస్వామి, క్లస్టర్ కో కన్వీనర్ మారుతి నియోజకవర్గ ఎస్ సి సెల్ ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ క్రిష్ణప్ప, యువ నాయకులు ఆనంద్,టి ఎన్ టి యూ సి ప్రధాన కార్యదర్శి ఉమేష్,ఫీల్డ్ అసిస్టెంట్ యంజారప్ప నాయకులు బాలకృష్ణ, రవికుమార్ నారాయణప్ప, పంచాయతీ అధ్యక్షులు దొడ్డరప్ప,డీలర్ మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు.



ఇంటి పట్టాల పంపిణీ చేస్తున్న ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి ఉగ్ర గౌడ్, ఇంటి పట్టాలు పంపిణీ చేస్తున్న తహసిల్దార్ షేక్షావలి

# ఇంటింటి చెత్త సేకరణ పరిశీలన

**డిప్యూటీ ఎంపీటీవో శశికళ..**

**యాడికి (తెలుగోడు), జనవరి 23:**
యాడికి మండల పరిధిలోని చందన గ్రామంలో శుక్రవారం చెత్త సేకరణ పరపభ్రత పై డిప్యూటీ ఎంపీడీవో ఎంపీటీనో శశికళ పరిశీలించి ప్రజలకు అవగాహన కలిగించాడు. ఇంటింటికి వెళ్లి పరిశుభ్రతపై అవగాహన కలిగిస్తూ పరిశీలించారు. తడిచెత్త, పొడిచెత్త వేరువేరుగా వేసున్న వాటిని పరిశీలించాడు సిబ్బందికి వాటిని చెత్త నుండి సంపద తయారీ కేంద్రానికి వేరు వేరుగా వేయాలని సూచించారు. గ్రామ ప్రజలకు తడిచెత్త, పొడిచెత్త వేరు వెయ్యడం వల్ల వెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని తకలించి వాటి వలన ఎరువులు తయారుచేసి వాటిని రైతులకు అమ్ముతామన్నారు. దీనివల్ల పంచాయితీకి ఆదాయ వస్తుందని తెలిపారు. గ్రామంలో మురికి కాలవలు శుభ్రపరిచి బీజింగ్ పౌడర్ వేయించి పరిశుభ్రం పాటించాలని ప్రజలకు అవగాహన కలిగించారు. అనంతరం చెత్త నుండి సంపద తయారు కేంద్రాన్ని పరిశీలించారు అక్కడ వేసిన పల్ల మొక్కలు పూల మొక్కలు ఆకుకూరలు. కూర కాయలు చెట్లను పరిశీలించారు అక్కడ పండించిన వంకాయి పంట బాగా పండిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శశికళ తో చందన కార్యదర్శి వెంకట్ రాజు పాటు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



చందన గ్రామంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో పండించిన వంకాయలు



చందన గ్రామంలోని చెత్త నుండి సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిప్యూటి ఎంపీటీవో శశికళ



చందన గ్రామంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో కూరగాయలు చెత్తను పరిశీలిస్తున్న డిప్యూటీ ఎంపీటీవో శశికళ చందన గ్రామ ప్రజలకు తడి చెత్త పొడి చెత్త వేరు వేయాలని గ్రామ పరిశుభ్రతపై అవగాహన కలిగిస్తున్న డిప్యూటీ ఎంపీడీవో

# జిల్లాస్థాయి దివ్యాంగుల పోటీల్లో హర్షవర్ధన్ రెడ్డి, వన్సిక ప్రతిభ

**డివైఈవో మల్లారెడ్డి, ఎంఈఓ -2 హరికృష్ణ..**
**ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్..**

**బెళగుప్ప (తెలుగోడు), జనవరి 23:**
జిల్లాస్థాయి దివ్యాంగుల వివిధ పోటీలలో బెళుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు హర్షవర్ధన్ రెడ్డి, వంశిక అనే విద్యార్థులు ప్రతిభను చూపి బహుమతులు పొందారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. ఈనెల 22వ తేదీ అనంతపురం జేఎన్టీయూ లో జరిగిన జిల్లాస్థాయి దివ్యాంగుల పోటీలలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థి హర్షవర్ధన్ రెడ్డి చిత్రలేఖనంలో జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతి సాధించాడు.అలాగే 7వ తరగతి విద్యార్థిని వంశిక సోలో డాన్స్ లో జిల్లాస్థాయిలో తృతీయ బహుమతి ని సాధించి సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శైలజ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారన్నారు. వీరిని డివైఈవో మల్లారెడ్డి, ఎంఈఓ 2 హరికృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. విద్యార్థుల బహుమతులు పొందడానికి ప్రోత్సహించిన ఐఈడి వనిత, ఐఆర్టి లక్ష్మీరెడ్డి లను కూడా అభినందించారు.




సోలో డాన్స్‌లో తృతీయ బహుమతి సాధించిన వంశిక కు బహుమతితో పాటు, ప్రశంసా పత్రాన్ని అందిస్తున్న ఎస్ ఎస్ ఏ ఏపీసి శైలజ




చిత్రలేఖనంలో ద్వితీయ బహుమతి సాధించిన హర్షవర్ధన్ రెడ్డి కి ప్రశంసా పత్రాన్ని అందిస్తున్న ఎస్ ఎస్ ఏ ఏపీసి శైలజ

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరికి వసంత పంచమి పూజలు

**యాడికి (తెలుగోడు), జనవరి 23:**
యాడికి మండల కేంద్రంలోని వైశ్యవీధిలో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో శుక్రవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారికి వసంత పంచమి మాఘ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజల కార్యక్రమం నిర్వహించారు.ఉదయం సుప్రభాత సేవ పంచామృతాభిషేకము నూతన వస్త్రాల సమర్పణ సరస్వతీ దేవి సహస్రనామావళి మొదలైన పూజ కార్యక్రమాలు నిర్వహించి సాయంత్రం 6 గంటలకు కుంకుమార్చన లలితా సహస్రనామావళి శ్రీ సూక్తం మణిద్వీప వర్ణన రథోత్సవము కోలాటం మొదలైన కార్యక్రమాలు నిర్వహించి సరస్వతి దేవికి వాసవి కన్యకాపరమేశ్వరికి ప్రత్యేక పూజలు నిర్వహించి వచ్చిన భక్తాదులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమం ఆదిత్య పవన్ సౌభాగ్య లక్ష్మి వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



యాడికి లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి వసంత పంచమి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారికి పల్లకి సేవ నిర్వహిస్తున దృశ్యం. భక్తులుకోలాటం

# ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున..**

**బెళగుప్ప (తెలుగోడు), జనవరి 23:**
బెళుగుప్పలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున, మాజీ ఎంపీటీసీ కంచి రాముడు స్థానిక బీసీ కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల మధ్య మంత్రి లోకేష్ జన్మదినం సందర్భంగా కేకును కట్ చేసి చిన్నారులకు పంచిపెట్టారు. అలాగే రవితేజ మండల సమాఖ్య కార్యాలయంలో మహిళల ఆర్థిక అభివృద్ధిని మెరుగుపరిచేందుకు నిర్వహించిన ఈ నారీ ప్రత్యేక సమావేశంలో భారీ కేకును కట్ అధికారులకు మహిళలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా నాయకుల మల్లికార్జున మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చి 18 నెలల కాలంలో రాష్ట్రానికి పెట్టుబడులు తేవడంలో మంత్రి నారా లోకేష్ విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ ఐటి రంగం, విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారన్నారు.



రవితేజ మండల సమాఖ్య కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకల సందర్భంగా భారీ కేక కట్ చేస్తున్న టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున , మహిళా సంఘం నాయకులు



2బెళుగుప్ప అంగన్వాడీ కేంద్రంలో మంత్రి లోకేష్ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి చిన్నారులకు పంపిణీ చేస్తున్న టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున మాజీ ఎంపిటీసీ కంచిరాముడు



జిల్లా కలెక్టర్‌కు పూర్ణకుంభ స్వాగతం పలుకుతున్న ఆలయ ధర్మకర్త గోవిందరాజు అర్చకులు రామాంజనేయులు

# శ్రీవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

**పూర్ణకుంభ స్వాగతం**
**ఆలయ ధర్మకర్త గోవిందరాజు..**
**అర్చకులు రామాంజనేయులు ..**

**రొళ్ల (తెలుగోడు), జనవరి 23 :**
మండల పరిధిలోని కొత్తపాళ్యం గ్రామంలో కొత్త తిరుపతిగా వెలుగొందుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ని శుక్రవారం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త గోవిందరాజు,అర్చకులు రామాంజనేయులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదం అందించారు. కలెక్టర్ శ్యాంప్రసాద్ను ఆలయ ధర్మకర్త గోవిందరాజు శాలువా కప్పిఘనంగా సన్మానించారు. జిల్లా కలెక్టర్ ఆలయ చరిత్రను ఆలయ ధర్మకర్త గోవిందరాజును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కిషన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇన్చార్జ్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణోత్సవం

**నేడు బ్రహ్మరథోత్సవం**

**రొళ్ల (తెలుగోడు), జనవరి 23 :**
సుప్రసిద్ధ పురాతన చారిత్రక ఆద్యాత్మిక మహాక్షేత్రమైన రత్నగిరిలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవంలో భాగంగా గురువారం స్వామి వారి కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది. బ్రహ్మోత్సవంలో భాగంగా రెండవ రోజు స్వామి వారికి వివిధ పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి సంప్రదాయబద్ధంగా శాస్త్రోతకంగా కళ్యాణోత్సవం జరిపించారు. కళ్యాణోత్సవాన్ని తిలకించడానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.

**నేడు బ్రహ్మరథోత్సవం..**
శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల భాగంగా మూడవరోజు శనివారం బ్రహ్మరథోత్సవం నిర్వహించనున్నారు. బ్రహ్మరథోత్సవాన్ని తిలకించడానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనున్నారు పాల్గొన్న భక్తులకు అన్నదానం నిర్వహించనున్నారు.



స్వామి వారికి కళ్యాణోత్సవం జరిపిన దృశ్యం

# శ్రీ సరస్వతి విద్యా మందిరంలో సామూహిక అక్షరాభ్యాసం

**100 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం..**
**శ్రీ సరస్వతిమాతకు పూజలు, హోమం..**

**అమరాపురం (తెలుగోడు), జనవరి 23 :**
వసంత పంచమి సందర్భంగా శ్రీ సరస్వతీ విద్యా మందిరంలో శ్రీ సరస్వతీ మాతకు పూజలు నిర్వహించారు. సామూహిక అక్షరాభ్యాస మహోత్సవం ఘనంగా శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు మురళీకృష్ణ శ్రీ సరస్వతీ విద్యా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రధాన అర్చకులు హరీష్ భట్టాచార్యులు ఆధ్వర్యంలో శ్రీ గాయత్రి హోమం, విశేష పూజలు నిర్వహించారు. చిన్నారులకు పలకలపై శ్రీ సరస్వతి బీజాక్షర మంత్రం పిల్లలతో రాయించారు. మహా మంగళహారతి తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు మురళీకృష్ణ మాట్లాడుతూ. చిన్నారులకు విద్యాబోధన, మంచి నడవడిక వస్తాయని, ఇళ్లలో, దేవాలయాలలో, పాఠశాలలలో సరస్వతి మాతకు పూజలు నిర్వహిస్తారని తెలిపారు.





పాత శివాలయంలో శివ దీక్ష స్వాములకు దీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

# శివదీక్ష స్వాములకు మధ్యాహ్న భిక్ష

**యాడికి (తెలుగోడు), జనవరి 23 :**
యాడికి మండల కేంద్రంలోని పాత శివాలయంలో శ్రీ భోగ లింగేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం శివదీక్ష స్వాములకు కృష్ణకుమార్ నాయుడు మధ్యాహ్న బిక్ష ఏర్పాటు చేశారు. మాఘ మాసం సందర్భంగా శివాలయంలో ప్రతిరోజు శివునికి పంచామృతాభిషేకాలు, విశేష పూజలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం కూడా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివదీక్ష స్వాములకు మధ్యాహ్న బిక్ష ఏర్పాటు చేశారు. శివదీక్ష స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేడు యాడికికి ఇంచార్జ్ కలెక్టర్ విష్ణు చరణ్ రాక

**యాడికి (తెలుగోడు), జనవరి 23 :**
యాడికి మండల కేంద్రంలో శనివారం జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ విష్ణు చరణ్ వస్తున్నట్లు ఎంపీడీవో వీర రాజు తెలిపారు. శనివారం యాడికి లో స్వచ్ఛరథం ప్రారంభోత్సవం జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ విష్ణు చరణ్ ప్రారంభం చేస్తున్నట్లు వారు తెలిపారు అలాగే పత్తి నెల మూడవ శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నందు ఇంచార్జ్ కలెక్టర్ పాల్గొంటారు చెన్నకేశవ స్వామి ఆలయం ఎదురుగా వీటిపై ప్రజలకు అవగాహన కలిగిస్తారు. అనంతరం చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తారు అని ఎంపీడీవో వీర రాజు. డిప్యూటీ ఎంపీడీవో శశికళ తెలిపారు .

# అగాపే ఆశ్రమంలో అన్నదానం

**యాడికి. (తెలుగోడు) జనవరి 23 :**
యాడికి మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో శుక్రవారం జూటూరు మహబూబ్ బాషా రెండవ వర్ధంతి జ్ఞాపకార్థ నిమిత్తమై ఆయన తమ్ముడు జూటూరు రజాక్ (స్టాంపుల రైటర్),భార్య షహేరాబాను, కుమారులు హర్షద్, ఫిరోజ్, సోయఫ్, జూటూర్ సోదరులు, వీరి కుటుంబము అగాపే ఆశ్రమంలో నిరాశ్రయులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. తన అన్న జ్ఞాపకార్థమై ఈ విధంగా ఆశ్రమంలో భోజనాలు పెట్టినందుకు మాకు ఎంతో సంతోషమన్నారు. కుటుంబమంతా కలిసి ఆశ్రమంలో ఉన్న వారందరికీ భోజనాలు వడ్డించారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి అభినందనలు తెలిపారు.



# హులికెరలో దొంగల అలజడి!

**కనేకల్ (తెలుగోడు), జనవరి 23 :**
మండల పరిధిలోని హులికెర గ్రామంలో ఇటీవల వరుస దొంగతనాలు చోటు చేసుకుంటుండడంతో గ్రామస్థుల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది బుధవారం ఆదిగానపల్లె గ్రామంలో జరిగిన ఊరు దేవర జాతరకు చాకలి రామన్నకుటుంబ సమేతంగా వెళ్లి, గురువారం తిరిగి స్వగ్రామం వచ్చారు. ఇంటికి వచ్చేసరికి ఇంట్లో దొంగల ఆనవాళ్లు కనిపించాయి. దొంగలు మిద్దె పై నుండి పొగసట్టం ద్వారా ఇంట్లోకి ప్రవేశించి, ఇనుపరాడ్ల సహాయంతో బీరువాలో భద్రపరిచిన పంట డబ్బులు రూ.70,000 నగదు దోచుకెళ్ళినట్లు బాధ్యతలు తెలిపారు. అదే విధంగా చాకలి రామన్న కుమారుడు వికలాంగుడు (మూగ--చెవిటి) అయిన నాగరాజు వివాహ సమయంలో అత్తమామలు ఇచ్చిన ఆరు తులం బంగారు ఉంగరాన్ని కూడా అపహరించి స్టూల్ సహాయంతో పొగసట్టం ద్వారా ఉడాయించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు గురువారం సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. దొంగలను త్వరగా పట్టుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. త్వరలోనే దొంగలను పట్టుకుంటామని ఎస్సై నాగ మధు తెలిపారు.

# బాల్య వివాహాల నిర్మూలనపై ర్యాలీ

***టిడిపి జిల్లా నాయకుల మల్లికార్జున..***
***మాజీ ఎంపీటీసీ కంచిరాముడు...***

**బెళగుప్ప (తెలుగోడు), జనవరి 23 :**
బెళుగుప్పలో శుక్రవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ బాల్య వివాహరహిత ఆంధ్ర ప్రదేశ్ గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అందులో భాగంగానే బాల్య వివాహ నిర్మూలనకు 100 రోజుల ప్రచార కార్యక్రమం చేపట్టిందన్నారు. ముఖ్యంగా బాల్యవివాహాలతో చాలా అనర్థాలు జరుగుతాయని ప్రజలకు అవగాహన కల్పించారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే ఐసిడిఎస్ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున, మాజీ ఎంపీటీసీ కంచిరాముడు, అంగన్వాడి వర్కర్ తిలోత్తమ, ఆయా చిట్టెమ్మ పాల్గొన్నారు.



బెళుగుప్పలో బాల్య వివాహ నిర్మూలన ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది

# విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

## శ్రీ సరస్వతీ విద్యామందిరం నూతన భవనం ప్రారంభం .. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం..

**పామిడి (తెలుగోడు), జనవరి 23 :**
విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. ఇటీవల దాతల సహకారంతో నిర్మాణమైన శ్రీ సరస్వతీ విద్యామందిరం (నిట్టూరు నిలయం) నూతన భవనాన్ని శుక్రవారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి పాటుపడతామని తెలిపారు. విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని తెలియజేస్తూ విద్యాశాఖ మంత్రిగా రాష్ట్రాభివృద్ధికి ఎనలేని సేవలందిస్తూ విద్యారంగంలో అనేక మార్పులు తీసుకొచ్చి కార్పోరేట్ వ్యవస్థకు దీటుగా ప్రభుత్వ విద్యావ్యవస్థను పటిష్ఠం చేస్తున్న నారా లోకేష్ జన్మదినోత్సవం రోజున శ్రీ సరస్వతీ విద్యామందిరం నూతన భవనాన్ని ప్రారంభించటం సంతోషాన్ని ఇస్తుందన్నారు. ప్రతివిద్యార్థికి పట్టుదల కృషి ఎంతో అవసరమని వీటిని పాటించటం ద్వార విజయాన్ని చేరుకోవచ్చున్నారు. విద్యలో రాణిస్తేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులంతా సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాల కమిటీ అధ్యక్షులు బొల్లు శ్రీనివాసరెడ్డి, ఆచార్య, ప్రబంధకారిణి బృందం సభ్యులు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



శ్రీ సరస్వతీ విద్యామందిరం నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను సన్మానిస్తున్న దృశ్యం.

# మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీని కలిసిన గుంతకల్ డివిజన్ నాయకులు

**గుత్తి (తెలుగోడు), జనవరి 23 :**
సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ శంకర్రావును శుక్రవారం గుంతకల్ డివిజన్ సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా సికింద్రాబాద్ కార్యాలయంలో కలిశారు. గుంతకల్ డివిజన్ పరిధిలోని వివిధ లోకో షెడ్యూల్ వివిధ విభాగాల్లో నెలకొన్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గుంతకల్ డీజిల్ షెడ్ మద్దూర్ యూనియన్ సెక్రటరీ శివాజీ గుత్తి డీజిల్ లోకో షెడ్ మజ్దూర్ యూనియన్ బ్రాంచ్ సెక్రటరీ రామానుజన్ రెడ్డిలు కలసి వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. కార్మికుల ప్రమోషన్ లవల్లోనూ కార్మికుల కనీస హక్కుల పరిరక్షణలోనూ అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలోనూ గుంతకల్ డివిజన్ అధికారులు బాధ్యతగా వ్యవహరించడం లేదని వీటిపై దృష్టి సారించే సంస్థకు పరిష్కారానికి సహకరించవలసిందిగా నాయకులు సమర్పించిన అవినీతిపత్రంలో పేర్కొన్నారు



మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ శంకర్రావును కలిసిన గుంతకల్ డివిజన్ మజ్దూర్ యూనియన్ నాయకులు



మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ శంకర్రావును కలిసిన గుంతకల్ డివిజన్ మజ్దూర్ యూనియన్ నాయకులు



మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఆసుపత్రి వద్ద అన్నదానం నిర్వహిస్తున్న బీసీ నేతలు

### మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా

# ఆసుపత్రి వద్ద అన్నదానం

**అనంతపురం రూరల్ (తెలుగోడు), జనవరి 23 :**
రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం రాయలసీమ యువజన అధ్యక్షులు, తెలుగు యువత మాజీ అధికార ప్రతినిధి జశ్వంత్ వ్యాస్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి నాగభూషణం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు, టీడీపీ సీనియర్ నాయకులు మేకా చంద్రబాబు, బీసీ సంక్షేమ సంఘం అనంతపురం జిల్లా యువజన అధ్యక్షులు మనోజ్ కుమార్ వాల్మీకి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జశ్వంత్ వ్యాస్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని దేవున్ని ప్రార్థించామన్నారు. ఆంధ్రప్రదేశ్?లో నిరుద్యోగ యువత కోసం ఇప్పటికే పలు కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరిపారన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

**కనేకల్ (తెలుగోడు), జనవరి 23 :**
రాష్ట్ర ఐటీ శాఖ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. అందులో భాగంగా కనేకల్లో మండల కన్వీనర్ వన్నారెడ్డి ఆధ్వర్యంలో వేడుకలను స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ అన్నా రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలవుతున్న సందర్భంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అదోపతి అయిన ఈ రాష్ట్రానికి లోకేష్ ఆధ్వర్యంలో?? పెట్టుబడుల బేటా కొనసాగించి దాదాపు 20 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను తీసుకురావడంలో మన యువ నాయకుడు లోకేష్ పాత్ర ఎంతో ఉందని కొనియాడారు. ఎన్నికల ముందు యువతకు20 లక్షల ఉద్యోగాలు అందించాలని సంకల్పంతో హామీతో పెట్టుబడల వేట కొనసాగిస్తూ 20 లక్షల ఉద్యోగాలు అందించే విధంగా తోడ్పాటు కు కృషి చేయడం గర్వించదగ్గ విషయం అన్నారు. అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ సంక్షేమ పథకాలను అందిస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తున్న లోకేష్ సారథ్యంలో పనిచేయడం గర్వంగా ఉందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పెట్టుబడులు ఉద్యోగాలు అందించడంలో తండ్రి కొడుకులు రాష్ట్రానికి చేస్తున్న కృషిని రాష్ట్ర ప్రజలు అందరూ గమనించాలన్నారు. రాబోవు రోజుల్లో మరిన్ని అద్భుత విజయాలు సాధిస్తూ మరిన్ని పెట్టబడులు ఉద్యోగాలు అందించే దిశగా లోకేష్ ప్రయత్నిస్తున్నారని అదేవిధంగా ఐటీ రంగంలోనూ విద్యారంగంలోనూ అనేక అద్భుతమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు లాలెప్ప, ఉప్పర సాగర సంగం డైరెక్టర్ ఆనంద్ రాజ్,చంద్రశేఖర్ గుప్తా, బిటి రమేష్,బసవరాజు, ఆది, చాంద్ భాషా వెంకటేశులు బాయి నేని నవీన్, నాగభూషణం,గోపాల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలను జరుపుకుంటున్న టిడిపి నాయకులు

# సన్ రైజర్స్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస వేడుక

## వసంత పంచమి సందర్భంగా సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు.. చిన్నారులకు ఉచితంగా పలకలు, పూజసామాగ్రి అందజేత.. చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించిన అర్చకులు... విశ్రాంత ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు.. పాఠశాల కరస్పాండెంట్ మారెన్న..

**బెళగుప్ప (తెలుగోడు), జనవరి 23 :**
బెళుగుప్పలోని సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి ( శ్రీ పంచమి )ని పురస్కరించుకొని ఘనంగా చిన్నారులకు సామూహిక అక్షరాబ్యాస కార్యక్రమ వేడుకను నిర్వహించారు. పాఠశాల కరెస్పాండంట్ మారెన్న ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు పాల్గొన్నారు.వసంత పంచమిని పురస్కరించుకొని అర్చకులు రాంబాబు స్వామి, కరెస్పాండంట్ మారెన్న, నాగరాజు, చిన్నారుల తల్లిదండ్రుల సమక్షంలో చదువుల తల్లి సరస్వతీ దేవి విగ్రహానికి ప్రత్యేక పూజలతో పూలమాలలు వేశారు. అనంతరం అమ్మవారి చిత్రపటం వద్ద కళస పూజ, విఘ్నేశ్వరుని పూజలు నిర్వహించి పంచామృతాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మారెన్న మాట్లాడుతూ మాఘ శుద్ధ పంచమిని వసంత పంచమిగా వ్యవహరిస్తారని, వసంత పంచమి రోజు విద్యాధిదేవత యిన శ్రీ సరస్వతీ మాత జన్మించిన రోజు కావడంతో విశిష్ట పర్వదినమున అక్షరాభ్యాసం చేయించుకున్న చిన్నారుల్లో గ్రహణశక్తి, జ్ఞాపకశక్తి,మేధాశక్తి, పెంపొంది చక్కటి విద్యావంతులు కాగలరని నమ్మకం. మాఘశుద్ధ పంచమి నాడు పరమమైన చైతన్యాన్ని సరస్వతీదేవిగా ఆరాధించే సాంప్రదాయం మనకు ఋషి సంస్కృతి ద్వారా అందజేయబడిందని, సర్వ జగత్తుకి కారణమైన ఆ పరమేశ్వర చైతన్యాన్ని వారు సర్వవిద్య స్వరూపిణిగా దర్శించారు, వారి దర్శనమే మనకు జ్ఞానం, ఈ పంచమినే శ్రీ పంచమిగా వసంత పంచమిగా వ్యవహరిస్తారని విశిష్టత వివరించారు. ఈ విశిష్టమైన రోజు న ప్రతి సంవత్సరం సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పాఠశాల యాజమాన్యం సరస్వతీ పూజ నిర్వహించి చిన్నారులకు అర్చకుల చేత ఉచితంగా అక్షరాభ్యాస కార్యక్రమం చేయిస్తున్నామని తల్లిదండ్రులకు తెలియచేసారు.అనంతరం పాఠశాల యాజమాన్యం చిన్నారులకు ఉచితంగా పలకలు, పూజాసామాగ్రీ అందించారు. అర్చకులు రాంబాబు స్వామి ఆధ్వర్యంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించి, ఆశీర్వాదం అందించారు. చిన్నారులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు,పాఠశాల కరెస్పాండంట్ మారెన్న, పాఠశాల డైరెక్టర్లు నాగభూషణ, తిప్పేస్వామి, ఉపాధ్యాయ బృందం సంధ్య,భారతి, నాగవేణి,రషీద,ఎర్రిస్వామి,మమత, నవీన,మాలశ్రీ, శిరీష,అంజలి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





బెళుగుప్పలోని సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వసంత పంచమి వేడుకల సందర్భంగా సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాసం చేయిస్తున్న జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నాగరాజు, పాఠశాల కరస్పాండెంట్ మారెన్న



పూజా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు



కేక్ కట్ చేయడానికి సిద్ధంగా ఉంచుకున్న మండల నాయకులు

## ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**అగళి (తెలుగోడు), జనవరి 23 :**
అగళిలో జడ్పిటిసి సభ్యులు ఉమేష్ ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు,ఈ సందర్భంగా మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ర్యాలీగా వెళ్లి బస్టాండ్ వద్దకు చేరుకొన్నారు,బస్టాండు వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం లోకేష్ బాబు పేరున తయారు చేయించిన కేకును కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకుని సంబరాలుచేసుకున్నారు,ఈ కార్యక్రమానికి జడ్పిటి సభ్యులు ఉమేష్ కన్వీనర్ తిప్పేస్వామి, సింగల్ విండోఅధ్యక్షుడు కుమార్ స్వామి,మార్కెట్ యాడ్ డైరెక్టర్లు శిల్పా కెంచ్ యాదవ్, శివరాములు,సింగల్ విండో డైరెక్టర్ శివప్ప, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్,నాయకులు కోడిపల్లి రమేష్,మాజీ సర్పంచ్ రవికుమార్, మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్, క్లస్టర్ కోకన్వీనర్ కమ్మరి శివన్న, మండల తెలుగు యువత అధ్యక్షుడు గోవిందరాజు,మాజీ సర్పంచ్ నింగన్న,చెరువు ఆయకట్టు సంఘం అధ్యక్షులు మల్లికార్జున్,శివరాములు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న టిడిపి నాయకులు

## శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి గోడ పత్రిక విడుదల

**ముదిగుబ్బ (తెలుగోడు), జనవరి 23 :**
ముదిగుబ్బలో శుక్రవారం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు సంబంధించి గోడ పత్రికను ఘనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 13, 14, 15 తేదీల్లో సేవా ఘడ్ గుత్తి లో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.
ఈ ఉత్సవాలకు ముందస్తుగా జనవరి 26వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నాంది తొలి పూజతో పాటు శ్రీ సంత్ సేవాలాల్ రథయాత్ర నిర్వహించనున్నట్లు ప్రకటించారు. అనంతపురం జిల్లా కేంద్రంలోని టవర్ క్లాక్ నుంచి ప్రారంభమయ్యే ఈ శాంతి యాత్ర సప్తగిరి సర్కిల్ మీదుగా విద్యుత్ నగర్, ఆదర్శనగర్, నాయక్ నగర్ ప్రాంతాలుగా సాగనుందని తెలిపారు. ఈ రథయాత్ర ద్వారా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ సందేశాలను ప్రజల్లో విస్తృతంగా చాటిచెప్పడం లక్ష్యమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న శ్రీ సంత్ సేవాలాల్ ట్రస్ట్ సభ్యులు, ఏఐబిఎస?స్ రాష్ట్ర అధ్యక్షులు, జనరల్ సెక్రటరీ రాంబాబు తదితర ప్రముఖులు పాల్గొననున్నట్లు తెలిపారు. ముదిగుబ్బ మండలంలో నిర్వహించిన గోడ పత్రిక విడుదల కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జాయింట్ సెక్రటరీ బి. గోపాల్ నాయక్ చేతుల మీదుగా గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామాంజనేయులు, కోశాధికారి రాము నాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామచంద్ర నాయక్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ అంజి నాయక్, ఏబిఎస?స్ సభ్యులు ప్రసాద్ నాయక్, వెంకటేష్ నాయక్, బాబు నాయక్, ఆనంద్ నాయక్, యూత్ ప్రెసిడెంట్ మునే నాయక్, అంజి నాయక్, దేవేంద్ర నాయక్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకమని, యువత ఆయన ఆదర్శాలను అనుసరించాలని పిలుపునిచ్చారు.



సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల గోడపత్రికలు విడుదల చేస్తున్న దృశ్యం

## యర్రాయపల్లి బీసీ కాలనీలో తీవ్ర నీటి కొరత

ఎంపీడీవో కార్యాలయం ఎదుట కాలనీవాసుల వినతి

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 23 :**
యర్రాయపల్లి గ్రామంలోని బీసీ కాలనీలో ఇప్పటికే తీవ్ర నీటి కొరత నెలకొనగా, వేసవికాలం సమీపిస్తుండటంతో కాలనీవాసుల్లో ఆందోళన నెలకొంది. కాలనీలో ఉన్న రెండు పంచాయతీ బోర్లు గత వారం రోజులుగా పూర్తిగా అడుగంటిపోవడంతో త్రాగునీటితో పాటు పశువులకు కూడా నీరు దొరకని పరిస్థితి ఏర్పడింది.ఈ నేపథ్యంలో శుక్రవారం రోజున బీసీ కాలనీవాసులు ఎంపీడీవో కార్యాలయానికి చేరుకుని డిప్యూటీ ఎంపీడీవో కిష్టప్పకు వినతిపత్రం అందజేశారు. నీటి ఎద్దడి కారణంగా రోజువారీ అవసరాలు తీరక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, గ్రామంలో ఉన్న పాడి పశువులు, గొర్రెలకు త్రాగడానికి నీరు లేక అవస్థలు పడుతున్నామని వారు తెలిపారు. గ్రామంలోని బోరుబావుల్లో భూగర్భ జలాలు వేగంగా తగ్గిపోతుండటంతో రానున్న వేసవిలో పరిస్థితి మరింత దారుణంగా మారుతుందనే భయాన్ని గ్రామస్థులు వ్యక్తం చేశారు. ప్రజల కనీస అవసరాలను గుర్తించి తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, అధికారులు,ప్రజాప్రతినిధులు నిబద్ధతతో స్పందించాలని వారు కోరారు. కాలనీ వాసుల సమస్యలను శ్రద్ధగా విన్న డిప్యూటీ ఎంపీడీవో కిష్టప్ప త్వరలోనే గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, కలుగూరు ఈశ్వరయ్య, గంజి నాగభూషణ, కమతం మల్లేష్, రామలక్ష్మి, నాగభూషణ, లక్ష్మి, నాగలక్ష్మి, రామకృష్ణ, నాగవేణి, పెద్దక్క, మమత, శివమ్మ, పావని, కవిత, నారాయణస్వామి, శ్రీనివాసులు, రేవంత్, సూరి, విశ్వనాథ్, వీరనారప్ప తదితరులు పాల్గొన్నారు. అయితే వేసవి కాలం రాకముందే నీటి ఎద్దడి స్పష్టంగా కనిపిస్తుండటంతో రానున్న రోజుల్లో ఎదురయ్యే కష్టాలను తలుచుకొని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తూ అక్కడి నుంచి వెళ్లిపోయారు.



ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న ఎర్రాయపల్లి బీసీ కాలనీవాసులు

# మంత్రి సత్యకుమార్‌తో బీజేపీ నేతల భేటీ

**ధర్మవరం (తెలుగోడు), జనవరి 23 :**
రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను శుక్రవారం విజయవాడలోని ఆయన కార్యాలయంలో సత్యసాయి జిల్లా బీజేపీ అధ్యక్షులు జి.ఎం.శేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీజేపీ మాజీ మండల కన్వీనర్ అరవింద్ రెడ్డి కూడా పాల్గొని మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. మంత్రి సత్య కుమార్?తో నియోజకవర్గంలోని పలు ప్రజా విషయాలు సమస్యలపై చర్చించిన అరవింద్ రెడ్డి, ధర్మవరం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావించారు. ధర్మవరంలో కేంద్రీయ హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటుతో సుమారు 22 వేల మందికి ఉపాధి అవకాశాలు కలగనున్నాయని పేర్కొన్నారు. అలాగే రాంనగర్?లో మౌలిక వసతుల అభివృద్ధి పనులు, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో నూతన వాహన మండపం నిర్మాణానికి శంకుస్థాపన చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో తాగునీటి సమస్యల పరిష్కారానికి వాటర్ పైప్‌లైన్ లీకేజీల మరమ్మతులు, జలజీవన్ మిషన్ పనులను వేగవంతం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. విద్యారంగంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న 2,087 మంది పేద విద్యార్థుల పరీక్ష ఫీజులను మంత్రి వ్యక్తిగతంగా భరించడం ప్రశంసనీయమన్నారు.



మంత్రి సత్యకుమార్‌తో బిజెపి అధ్యక్షులు శేఖర్, అరవింద్ రెడ్డి

ముదిగుబ్బ మండలంలో రాళ్లఅనంతపురం నుంచి కొడవండ్లపల్లి వరకు గంగిరెడ్డిపల్లి మీదుగా నిర్మించిన కొత్త కాజ్?వే వంతెన ప్రారంభంతో గ్రామీణ ప్రాంతాలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడ్డాయని తెలిపారు. ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి సత్య కుమార్ యాదవ్ తీసుకుంటున్న చర్యలు ప్రజలకు ఉపయోగపడుతున్నాయని ఈ సందర్భంగా బీజేపీ నేతలు అభిప్రాయపడ్డారు.

# ఆకట్టుకున్న చెక్కభజన, కోలాటం

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 23 :**
మండల కేంద్రమైన బత్తలపల్లిలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో కులమతాలకు అతీతంగా వారం రోజులు పాటు నిర్వహిస్తున్న ఇమామ్ ఖాశీం గంధం ఉత్సవాలలో భాగంగా గురువారం రాత్రి నిర్వహించిన చెక్కభజన ప్రదర్శన ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. హాజరత్ ఏ హిమాం ఖాశీం ట్రస్ట్.. ఛైర్మన్, నిర్వహకులు మక్తుం కాశీంవలి ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ప్రదర్శనలో బత్తలపల్లి, మదుగుపల్లి, నిడిమామిడి, యల్లుట్ల, చాపట్ల గ్రామాలకు చెందిన చిన్నారులు నిర్వహించిన చెక్కభజన ఆకట్టుకుంది. రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించిన పర్ణశాలలో డప్పు



పర్ణశాలలో లయబద్ధంగా నృత్యం చేస్తున్న కళాకారులు



చెక్కభజనను నిర్వహించేందుకు ఏర్పాటుచేసిన పర్ణశాల

వాయిద్యాల నడుము చెక్క భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రముఖ చెక్కభజన గురువు మండల కాటమయ్య బృందం ఆధ్వర్యంలో కళాకారులు లయబద్ధంగా చేసిన చెక్కభజన ప్రదర్శన ఉత్సవాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కాళ్లకు గజ్జెలు కట్టి,చేతుల్లోని చెక్కలతో తాళం వేస్తూ భక్తి పాటలకు, జానపద గేయాలకు అనుగుణంగా వారు చేసిన నృత్యం చూపరులను ఆకట్టుకుంది. గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు చేసిన ఈ ప్రదర్శన ప్రజలకు మంచి ఉత్సాహాన్ని నింపింది. గురువులు చిన్నప్ప, నాగరాజు, దస్తగిరి, గోపాల్ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలతో పాటు మక్తుం కుటుంబ సభ్యులు, కూకారులు, కళాభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్.ఎస్.ఎస్. స్పెషల్ ప్రోగ్రాం ప్రారంభం

ప్రిన్సిపాల్ ఏ. వీరభద్రప్ప..

**అమరాపురం (తెలుగోడు), జనవరి 23 :**
హిందూపురం బాలాజీ జూనియర్, డిగ్రీ కళాశాల వారిచే ఎన్. ఎస్. ఎస్.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ఏ వీరభద్రప్ప



ఎన్ఎస్ఎస్ స్పెషల్ ప్రోగ్రాం ప్రారంభించిన దృశ్యం

స్పెషల్ ప్రోగ్రాం పి. షడ్లపల్లి గ్రామంలో శుక్రవారం ప్రిన్సిపాల్ ఏ. వీరభద్రప్ప ఆధ్వర్యంలో ప్రారంభమైనది. . ఈనెల 23 నుండి 29 వ తేదీ వరకు ఎన్. ఎస్. ఎస్. స్పెషల్ ప్రోగ్రాం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన?స?స్ విద్యార్థులు, వైస్ ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ, ఎన్.ఎస్. ఎస్ పి. ఓ. భాస్కర్, ఆనంద్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# శ్రీ జ్యోతి హైస్కూల్‌లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

## చదువుల తల్లికి విశేష పూజలు

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 23 :**
మండల కేంద్రంలోని శ్రీ జ్యోతి హైస్కూల్లో చదువుల తల్లి సరస్వతీ దేవి జన్మదినోత్సవం (వసంత పంచమి) శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సరస్వతీ దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు.విద్యార్థులు తమ పుస్తకాలు, పెన్నులను అమ్మవారి చెంత ఉంచి భక్తిశ్రద్ధలతో నమస్కరించారు. అనంతరం పలువురు చిన్నారులకు



పూజా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు



శ్రీ జ్యోతి హై స్కూల్‌లో సరస్వతి దేవి చిత్రపటం ముందు పూజలు చేస్తున్న ఉపాధ్యాయులు

బియ్యంపై ఓం కారంతో అక్షరాభ్యాసం చేయించి విద్యలోకి తొలి అడుగు వేయించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మిడతల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, వసంత పంచమి విద్యార్థులకు ఎంతో పవిత్రమైన రోజని, సరస్వతీ దేవి కృపతో విద్యార్థులు విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ధర్మ తేజగౌడ్, ఉపాధ్యాయ బృందం శంకరయ్య, నాగ పెద్దిరాజు, అనిల్, రఫీ, వెంకటపతి, లక్ష్మి, నాగలక్ష్మి, పరిహాన, ధనలక్ష్మి, దేవి, సువర్ణ, గీత, వీణ, జ్యోతి, అనూష, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెరుగైన సమాజ నిర్మాణానికి ఓటే మూలాధారం

## జాతీయ ఓటర్ దినోత్సవం.. మండల అధికారులు..

**నల్లమాడ (తెలుగోడు), జనవరి 23 :**
దేశ భవిష్యత్తు బంగారు మయంగా మారాలంటే ప్రతి పౌరుడు తన ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని మండల అధికారులు పేర్కొన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నల్లమాడ మండల కేంద్రంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల తహసిల్దార్ కార్యాలయం నుంచి కస్తూరిబా గాంధీ



బస్టాండ్ కూడలిలో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం





జాతీయ ఓటరు దినోత్సవం ర్యాలీని ప్రారంభిస్తున్న దృశ్యం

బాలికల పాఠశాల విద్యార్థినులతో కలిసి జాతీయ ఓటర్ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ బస్టాండ్ కూడలికి చేరుకున్న అనంతరం మానవహారంగా ఏర్పడి "ఓటు హక్కు – ప్రజాస్వామ్యానికి ప్రాణం" అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మంచి నాయకుడిని ఎన్నుకునే శక్తి ఓటరుకే ఉందని, ప్రతి ఓటు దేశాభివృద్ధికి దిశానిర్దేశం చేస్తుందని తెలిపారు. ఓటు వేయడం హక్కుతో పాటు బాధ్యత కూడా అని పేర్కొంటూ, యువత ఓటర్ జాబితాలో నమోదు చేసుకుని తప్పకుండా ఎన్నికల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ మనోజ్ కుమార్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాధికారి సురేష్ బాబు, బిఎల్వోలు, విద్యార్థులు, ఇతర మండల అధికారులు పాల్గొన్నారు.



కందుల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీవో మహేష్

## కందులు కొనుగోలుకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

ధర్మవరం ఆర్డీఓ మహేష్..

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 23 :**
ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందేందుకు రైతన్నలు తప్పనిసరిగా సంబంధిత రైతు సేవ కేంద్రాల్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని ధర్మవరం ఆర్డీవో మహేష్, ఏడిఏ లక్ష్మా నాయక్ పేర్కొన్నారు.మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో గల వ్యవసాయ గోడాన్?లో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ధర్మవరం ఆర్డీఓ మహేష్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఏడీఏ లక్ష్మానాయక్ పాల్గొన్నారు.ఆర్డీఓ మాట్లాడుతూ ప్రభుత్వం మద్దతు ధరతో కందులను కొనుగోలు చేస్తోందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంది పంట సాగు చేసిన రైతులు తప్పనిసరిగా సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. కొనుగోలుకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని స్పష్టం చేశారు.రైతులు దళారులను నమ్మి మోసపోకుండా, ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని అధికారులు తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ స్వర్ణలత, ఏఓ ఓబిరెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ అయ్యప్పతో పాటు పలువురు అధికారులు, రైతులు పాల్గొన్నారు.



పార్టీ కార్యాలయంలో నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మండల టిడిపి నేతలు

## ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసిన మండల కన్వీనర్ నారాయణరెడ్డి

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 23 :**
రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు బత్తలపల్లి మండల కేంద్రంలో అత్యంత వైభవంగా జరిగాయి. టీడీపీ మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నారా లోకేష్ తండ్రికి తగ్గ తనయుడిగా నిరూపించుకున్నారని, యువగళం పాదయాత్ర ద్వారా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. రాష్ట్ర భవిష్యత్ ముఖ్యమంత్రిగా లోకేష్?ను అభివర్ణిస్తూ, ఆయన నాయకత్వంలో రాష్ట్రం ఐటీ, పారిశ్రామిక రంగాల్లో దూసుకుపోతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ నెట్టెం రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అయ్యప్ప, సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, జక్కంపూడి నాగభూషణ, బోయపాటి రాము, యూనిటీ ఇన్చార్జి బత్తల మనోజ్, పల్లపోతుల శ్రీరాములు, రాము, దుర్గమ్మ, చిత్ర నాగభూషణ, ఐ టి డి పి హరి, బాల, దేరంగుల ప్రతాప్, సాకే వీర, రాజా, వద్దే రాజు, ఉమ్మల చంద్రశేఖర్, మల్లగూరి గోపాల్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక పద్ధతులతో వర్షాధార వ్యవసాయం లాభసాటి

వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకంపై శిక్షణ.. ఏడీఏ లక్ష్మానాయక్.. శాస్త్రవేత్త రామసుబ్బయ్య..

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 23 :**
ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తేనే వర్షాధార వ్యవసాయం లాభసాటిగా మారుతుందని ధర్మవరం వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మానాయక్, జిల్లా వ్యవసాయ సహాయ శిక్షణ కేంద్రం శాస్త్రవేత్త రామసుబ్బయ్య రైతన్నలకు సూచించారు. శుక్రవారం దంపెట్ల గ్రామంలో వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ ఈ సందర్భంగా ఏడిఏ లక్ష్మ నాయక్ మాట్లాడుతూ, వాతావరణ మార్పులకు అనుగుణంగా పంట మార్పిడి చేపట్టాలని, పశుపోషణ వంటి అనుబంధ రంగాలపై దృష్టి సారించడం ద్వారా ఆదాయం పెంచుకునే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు అనుసరిస్తేనే వర్షాధార వ్యవసాయం లాభసాటిగా మారుతుందన్నారు.జిల్లా వ్యవసాయ సలహా శిక్షణ కేంద్రం శాస్త్రవేత్త రామసుబ్బయ్య మాట్లాడుతూ, నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ద్వారానే స్థిరమైన దిగుబడులు సాధ్యమని వివరించారు. సేంద్రియ పదార్థాల వినియోగం, మట్టిసార పరీక్షల ప్రాముఖ్యతను రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాస్, గ్రామ సహాయకులు శ్రీకాంత్, రవి తదితరులు పాల్గొని రైతన్నలకు అవసరమైన సూచనలు అందించారు.



వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకంను రైతన్నలకు వివరిస్తున్న అధికారులు, శాస్త్రవేత్తలు

## 3 రోజెస్..వెబ్ సిరీస్ రెండో సీజన్ రెడీ




మలయాళ హీరోలు మమ్ముట్టి, మోహన్‌లాల్ వయసుకు తగ్గ పాత్రల్లో వైవిధ్యం ప్రదర్శిస్తూ.. అవకాశాల విషయంలో తగ్గేదే లే అనిపిస్తున్నారు. గత డిసెంబరు ఆఖరిలో వేర్వేరు సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చిన వీరు.. అప్పుడే కొత్త సినిమాలు షురూ చేశారు. ఈ అగ్ర నటుల చిత్రాల షూటింగ్స్ శుక్రవారం ప్రారంభమవడం, పైగా అవి క్రేజీ కాంబినేషన్లతో రూపొందుతుండటం విశేషం.మమ్ముట్టి ప్రధాన పాత్రలో 'పాదయాత్ర' సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా మొదలైంది. సీనియర్ డైరెక్టర్ అదూర్ గోపాలకృష్ణన్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇదే కాంబినేషన్‌లో గతంలో వచ్చిన 'అనంతరం', 'మథిలుకళ్', 'విధేయన్' సినిమాలు మలయాళ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాదు అవార్డులు అందుకున్నాయి. బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ యాక్టర్, బెస్ట్ ఆడియోగ్రఫీ, బెస్ట్ రీజనల్ ఫిల్మ్ (మలయాళం) విభాగంలో 'మథిలుకళ్'కు జాతీయ పురస్కారాలు దక్కాయి. బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ ఇన్ మలయాళం, బెస్ట్ యాక్టర్ కేటగిరీల్లో 'విధేయన్'ను నేషనల్ అవార్డులు వరించాయి. మూడు దశాబ్దాల తర్వాత మళ్లీ ఈ కాంబో రిపీట్ కావడంతో ఆసక్తి నెలకొంది. ఇప్పటికే తెలుగులో 'యాత్ర', 'యాత్ర 2'లో మమ్ముట్టి నటించిన సంగతి తెలిసిందే. మరి, పాదయాత్రకు వాటితో సంబంధం ఉందా? కొత్త కథాంశమా?.. తెలియాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే. గతేడాది..'డామినిక్ అండ్ ది లేడీస్ పర్స్', 'బజూక', 'కలాంకావల్' తో మమ్ముట్టి ప్రేక్షకులను పలకరించారు. డిసెంబరు 5న థియేటర్లలో విడుదలైన 'కలాంకావల్' ప్రస్తుతం ఓటీటీ 'సోనీలివ్' వేదికగా ఆడియన్స్‌ను థ్రిల్ చేస్తోంది. మోహన్‌లాల్- తరుణ్‌మూర్తి కాంబినేషన్‌లో గతేడాది వచ్చిన 'తుడరుమ్' బి÷-గగెస్ట్ హిట్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. అత్యధిక వసూలు చేసిన మూడో మలయాళ సినిమాగా రికార్డు నెలకొల్పింది. ఇదే కాంబినేషన్‌లో రూపొందుతున్న లేటెస్ట్ మూవీ వర్కింగ్ టైటిల్: ఎల్366 షూటింగ్‌లో మోహన్‌లాల్ పాల్గొన్నారు. సంబంధిత ఫొటోలను మోహన్‌లాల్ షేర్ చేశారు (ఒ366). 2025లో 'తుడరుమ్'తోపాటు 'ఎల్2: ఎంపురాన్', 'కన్నప్ప' (అతిథి పాత్ర), 'హృదయపూర్వం', 'వృషభ'లో కనిపించిన మోహన్‌లాల్.. 'దృశ్యం 3', 'పేట్రియాట్'లో నటిస్తున్నారు.

## మందు డైలాగ్‌లతో రీల్స్ తగవన్న అనిల్ రావిపూడి



మన శంకర వర ప్రసాద్ గారు' సినిమాలోని మధుపానం.. ధనాధన్' డైలాగ్ ఎంతటి సంచలనం సృష్టించిందో మనందరికీ తెలిసిందే, అయితే ఈ క్రేజ్‌ను చూసి మురిసిపోవాలా లేక ఆందోళన చెందాలా అన్న సందిగ్ధంలో ఉన్నామని అనిల్ రావిపూడి తన మనసులోని మాటను బయటపెట్టారు. చిరంజీవి ఆ డైలాగ్ చెప్పిన తీరుకు అభిమానులు ఫిదా అయ్యారు, అయితే ఆ క్రేజ్‌ను కొందరు నెటిజన్లు, చిన్నారులతో కూడా అలాంటి రీల్స్ చేయించడం ఇబ్బందికరంగా మారింది. దీనిపై అనిల్ రావిపూడి స్పందిస్తూ మన శంకర్ వర ప్రసాద్ గారు (చిరంజీవి) ఎప్పుడూ క్రమశిక్షణకు మారుపేరని, ఆయన సినిమాలోని డైలాగులను తప్పుడు మార్గంలో ప్రచారం చేయవద్దని కోరారు. సినిమా డైలాగులు పేలడం, అవి సోషల్ మీడియాలో ట్రెండ్ అవ్వడం సహజం. కానీ, ఒక మద్యపానానికి సంబంధించిన డైలాగ్ చిన్న పిల్లల నోట రావడం, వారు ఆ బాటిళ్లతో రీల్స్ చేయడం అనేది కాస్త ఆలోచించాల్సిన విషయమని అనిల్ రావిపూడి అభిప్రాయపడ్డారు. ఒక డైలాగ్ హిట్ అయినప్పుడు దాన్ని ఎంజాయ్ చేయడంలో తప్పులేదు. కానీ, అది సమాజానికి, ముఖ్యంగా చిన్నారులకు తప్పుడు సంకేతాలు ఇవ్వకూడదు, 'మందు బాటిళ్లతోనే రీల్స్ చేయాలా? టీ గ్లాసులతో చేయండి, కాఫీతో చేయండి.. తప్పులేదు. కానీ ఆల్కహాల్ జోలికి వెళ్లకండి' అని ఆయన సూచించారు. పిల్లలు ఏం చేస్తున్నారు, ఏ రకమైన వీడియోలు చూసి ప్రభావితం అవుతున్నారు అనేది గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కేవలం సినిమా ప్రమోషన్ల కోసమే కాకుండా, సామాజిక బాధ్యతతో అనిల్ రావిపూడి చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు అందరినీ ఆలోచింపజేస్తున్నాయి.

## 37 ఏళ్ల తరవాత రజనీ హిందీ మూవీ విడుదల్



సాధారణంగా ఒక సినిమా ఆలస్యం అయితే కొన్ని నెలలు లేదా గరిష్ఠంగా రెండు మూడు సంవత్సరాల వరకే ఉంటుంది. కానీ తాజాగా ఓ సినిమా ఏకంగా 37 ఏళ్ల తర్వాత విడుదలకు సిద్ధమవుతుండటం సినీ వర్గాల్లో సంచలనం సృష్టిస్తోంది. ఆ సినిమా మరేదో కాదు.. సూపర్ స్టార్ రజనీకాంత్, బాలీవుడ్ దిగ్గజ నటుడు శత్రుఘ్న సిన్హా హీరోలుగా నటించిన హిందీ చిత్రం 'హమ్ మే షాహెన్ షా కౌన్'. 1989లో తెరకెక్కిన ఈ చిత్రంలో హేమా మాలిని కీలక పాత్రలో నటించారు. అప్పట్లో ఈ సినిమా షూటింగ్ పూర్తయిందని, త్వరలోనే విడుదల చేస్తామని నిర్మాతలు అధికారికంగా ప్రకటించడంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇద్దరు పెద్ద స్టార్స్ కలిసి నటించిన సినిమా కావడంతో, తమిళంలో డబ్బింగ్ చేసి విడుదల చేయాలన్న ఆలోచన కూడా మేకర్స్‌లో ఉన్నట్లు సమాచారం. అయితే నిర్మాణానంతర పనులు చివరి దశలో ఉన్న సమయంలో అనూహ్యంగా ఈ ప్రాజెక్ట్ నిలిచిపోయింది. కారణాలు మాత్రం అధికారికంగా వెల్లడించలేదు. ఆ తర్వాత ఈ సినిమాను మళ్లీ విడుదల చేసే ప్రయత్నాలు పలు సార్లు జరిగినా, అవన్నీ విఫలమయ్యాయి. కాలక్రమేణా దర్శకుడు, నిర్మాతలు మృతి చెందడం, ఆర్థిక సమస్యలు, లీగల్ ఇష్యూలు వంటి కారణాలతో ఈ సినిమా ÷ళ్లకే పరిమితమైంది. దాంతో ఈ సినిమా ఎప్పటికైనా విడుదల అవుతుందన్న ఆశలు పూర్తిగా ఆరిపోయాయి. కాలం గడిచేకొద్దీ ఈ సినిమా గురించి పని చేసిన చాలామంది ఈ లోకాన్ని విడిచిపెట్టారు. మరికొందరు ఉన్నప్పటికీ, అలాంటి సినిమా ఉందన్న విషయాన్నే మరిచిపోయే పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి తరుణంలో అనూహ్యంగా ఈ సినిమా విడుదలపై వార్తలు రావడం ఇప్పుడు బాలీవుడ్‌తో పాటు దక్షిణాది సినీ పరిశ్రమలోనూ చర్చనీయాంశంగా మారింది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. రీల్ ఫార్మాట్‌లో ఉన్న సినిమాను ఇప్పటికే డిజిటల్ ఫార్మాట్‌గా మార్చారని తెలుస్తోంది. అంతేకాదు, సౌండ్ క్వాలిటీ, విజువల్స్ మెరుగుపరచడంతో పాటు, హీరోల పాత్రలను మరింత ఆకర్షణీయంగా చూపించేందుకు ఏఐ టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు సమాచారం. ఈ ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకువచ్చే బాధ్యతను గతంలో అసోసియేట్ ప్రొడ్యూసర్లుగా పనిచేసిన షబానా, అస్లాం మీర్జా తీసుకున్నట్లు తెలుస్తోంది. అప్పటితో పోల్చితే ఇప్పుడు ఎక్కువ బడ్జెట్ కేటాయించి సినిమాను విడుదల చేయాలనే ఆలోచనలో ఉన్నారట. మరోవైపు రజనీకాంత్, శత్రుఘ్న సిన్హా, హేమా మాలిని నుంచి అవసరమైన అనుమతులు, అలాగే మ్యూజిక్ కాపీరైట్‌కు సంబంధించిన అంశాలపై కూడా లీగల్ చర్చలు జరుగుతున్నట్లు బాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. 37 ఏళ్ల క్రితం షూటింగ్ పూర్తయిన ఈ సినిమా చివరకు 2026 ఏప్రిల్‌లో విడుదల అవుతుందని నిర్మాతలు ధీమాగా చెబుతున్నారు.


## ఓ క్రైమ్ థ్రిల్లర్ మూవీ చీకటిలో...



థియేటర్‌లో వరుస సినిమాలు అలరిస్తున్నా.. కొన్ని చిత్రాలు ఇప్పటికీ నేరుగా ఓటీటీ వేదికల్లో విడుదలవుతూ ఆసక్తిని పెంచుతున్నాయి. శోభిత ధూళిపాళ్ల కీలక పాత్రలో రూపొందిన తాజా చిత్రం 'చీకటిలో..'. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా నేరుగా విడుదలైంది. నెల్లూరు సంధ్య (శోభిత ధూళిపాళ్ల) ఓ వార్తా ఛానల్‌లో యాంకర్. క్రైమ్ కథనాలను ప్రేక్షకులకు ప్రజెంట్ చేస్తూ ఉంటుంది. టీఆర్పీల కోసం కాకుండా వాస్తవాలను వెల్లడించాలన్నది ఆమె అభిమతం. అందుకు విరుద్ధంగా ఛానల్ వ్యవహరిస్తుండటం తో స్నేహితురాలు బాబీతో(అదితి) కలిసి సొంతంగా పాడ్‌కాస్ట్ ఛానల్ పెట్టాలని నిర్ణయించుకుంటుంది. అదే సమయంలో అమర్‌తో (విశ్వదేవ్ రాచకొండ) ప్రేమలో ఉంటుంది. ఇరు కుటుంబాలు పెళ్లి అంగీకరించిన ఆనందంలో ఉండగా.. బాబీ, అతని బాయ్ ఫ్రెండ్ దారుణంగా హత్యకు గురవుతారు. బాబీని అత్యాచారం చేసి చంపేస్తారు. ఆ హత్య చేసింది వాచ్‌మెన్ అని సంధ్య గుర్తించడంతో కేసు క్లోజ్ అయిపోతుంది. అప్పుడే సంధ్యకు గుర్తు తెలియని వ్యక్తి నుంచి ఫోన్ వస్తుంది. తనని పట్టుకోలేక, ఓ అమాయకుడిని బలి పశువును చేశారంటూ అసలు హంతకుడు సంధ్యకు చెబుతాడు. దీంతో పోలీస్ ఆఫీసర్ రాజీవ్ (చైతన్య)తో కలిసి సంధ్య ఇన్వెస్టిగేషన్ మొదలు పెడుతుంది. అలా మొదలైన ఆమె ఇన్వెస్టిగేషన్ ప్రయాణం ఎన్ని మలుపులు తీసుకుంది? పాతికేళ్ల కిందట గోదావరి జిల్లాల్లో జరిగిన హత్యలతో ఈ హత్యకు ఉన్న సంబంధం ఏంటి? వీటి వెనుక ఎవరు ఉన్నారన్నది అసలు కథ. క్రైమ్ మిస్టరీ థ్రిల్లర్లు తెలుగు ప్రేక్షకులకు కొత్తేమీ కాదు. వాటిని ఎంత ఆసక్తికరంగా, ఉత్కంఠతో చూపించామన్న దానిపైనే సినిమా విజయం ఆధారపడి ఉంటుంది. 'చీకటిలో' మూవీ కోసం దర్శకుడు శరణ్ కొప్పిశెట్టి ఎంచుకున్న కథా వస్తువుకు పాడ్ కాస్ట్ అనే పాయింట్ జోడించి చెప్పడం కొత్తగా ఉంది. అలాగే చివరి వరకూ హంతకుడు ఎవరో తెలియకుండా సన్నివేశాలను రాసుకున్న తీరూ అలరిస్తుంది. అయితే, కథలో ఉన్న కీలక పాయింట్‌ను బలంగా ప్రజెంట్ చేయలేకపోయారు. పాతికేళ్ల కిందటి హత్యాచార ఘటనతో కథను మొదలు పెట్టిన దర్శకుడు.. ఓ క్రైమ్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుడు చూడబోతున్నాడనే హింట్ ఇచ్చేశాడు. టీవీ యాంకర్ నెల్లూరు సంధ్య నేపథ్యం, కుటుంబం, అమర్‌తో ప్రేమ ఇలా ఆమె ప్రపంచాన్ని పరిచయం చేస్తూ కాస్త నెమ్మదిగా కథలోకి తీసుకెళ్లే ప్రయత్నం చేశాడు. ఎప్పుడైతే సంధ్య స్నేహితురాలు బాబీ హత్య జరుగుతుందో.. అప్పుడే అసలు కథ మొదలవుతుంది. ఈ క్రమంలో పోలీస్ ఆఫీసర్ రాజీవ్‌తో కలిసి సంధ్య సాగించే ఇన్వెస్టిగేషన్ నెమ్మదిగా సాగుతుంది. ఇదే తరహాలో మరో జంట హత్యకు గురవడంతో కథ, కథనాలు ఆసక్తికరంగా మారతాయి. స్పెషల్ ఆఫీసర్ ఆనందిని (ఇషా చావ్లా) రంగ ప్రవేశంతో కథలో వేగం పెరుగుతుందని అనుకుంటే.. కొత్తదనమేమీ ఉండదు. సంధ్య ఇన్వెస్టిగేషన్ చేస్తుంటే, ఉన్నతాధికారులు సైతం ఆమెను ఫాలో అవ్వడం ఏమంత ఆసక్తికరంగా అనిపించదు. పైగా పోలీసులు పెట్టిన హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి 'మరో హత్య చేసే లోపు నన్ను పట్టుకోండి' అంటూ హంతకుడే సవాల్ విసరడం కాస్త హాస్యాస్పదంగా ఉంటుంది. ఆ హత్యల వెనుక కారణం అంత బలమైనదిగా అనిపించదు. నెల్లూరు సంధ్య పాత్రలో శోభిత ధూళిపాళ్ల న్యాయం చేశారు. చైతన్య, ఇషా చావ్లా, సురేశ్, రవీంద్ర విజయ్, శ్రీనివాస్ వడ్లమాని తమ పాత్రల్లో ఒదిగిపోయారు. సాంకేతికంగా సినిమా బాగుంది. నిడివి కూడా తక్కువే. కథనం నెమ్మదిగా సాగినా.. కథను చివరి వరకూ ఆసక్తికరంగా చూపించడంలో శరణ్ కొప్పిశెట్టి విజయం సాధించారు.

## మార్చికి మారిన స్వయంభు మూవీ

కార్తీకేయ2తో పాన్ ఇండియా హీరోగా మారిపోయాడు నిఖిల్. కానీ ఆ తర్వాత వేసిన రాంగ్ స్టంప్స్ వల్ల ఇమేజ్ డ్యామేజ్ చేశాయి. 18 పేజెస్ పాజిటివ్ టాక్ తెచ్చుకున్నా పైసల్ రాలేదు. ఇక స్పై, అప్పుడో ఎప్పుడో ఇప్పుడో భారీ డిజాస్టర్స్‌గా నిలవడంతో స్లో అండ్ స్టడీగా మూవీస్ చేస్తున్నాడు. నెక్ట్స్ పీరియాడిక్ వార్ డ్రామా స్వయంభుతో గట్టిగా కొట్టాలని ప్రయత్నిస్తున్నాడు. ఈ సినిమా కోసం గెటప్స్ ఛేంజ్ చేయడమే కాదు దాదాపు రెండేళ్లు ఈ సినిమాకే కమిటయాడు. స్వయంభు 170 రోజుల భారీ షెడ్యూల్ షూట్ కంప్లీట్ చేసుకుని ఈ మధ్యే గుమ్మడికాయ కొట్టేసింది టీం. ఈఏడాది ఫిబ్రవరి13న థియేటర్లలోకి తీసుకురాబోతున్నట్లు ఎనౌన్స్ చేశారు. సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్స్. అయితే ఈ సినిమా రిలీజ్ కావడానికి సమయం దగ్గర పడుతున్నా టీం ప్రమోషన్స్ స్టార్ట్ చేయలేదు. జస్ట్ షూట్ కంప్లీటైన వీడియో తప్ప మరో అప్డేట్ లేదు. సంక్రాంతికి పోస్టర్స్ వేసినప్పటికీ.. రిలీజ్ డేట్ మాయం అయ్యింది. స్వయంభును అత్యంత భారీ బడ్జెట్ చిత్రంగా నిర్మిస్తున్నారు ప్రొడ్యూసర్. ఫిబ్రవరిలో స్వయంభు పోస్ట్ పోన్ అవడం పక్క. అయితే నెక్ట్స్ ఏ డేట్ కు వస్తాడనే దానిపై రాకరకలా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అందుతున్న సమాచారం ప్రకారం మార్చి 23 లేదా ఏప్రిల్ 30న రిలీజ్ చేసే ఛాన్స్ ఉందని సమాచారం. అటు నిఖిల్ కూడా ఈ సినిమాపై ఎంతో నమ్మకంపెట్టుకున్నాడు. స్వయంభు కోసం చాలా కష్టపడి గుర్రపు స్వారీలు, కత్తి యుద్ధలు వంటివి నేర్చుకున్నాడు. మరి నిఖిల్ కు స్వయంభు మరొక పాన్ ఇండియా హిట్ ఇస్తుందో లేదో చూడాలి.




Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.